నల్లగొండ
వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 10, ఆగస్టు 2024
16 పేజీలు


# ఎల్ఆర్ఎస్ ప్రక్రియ వేగవంతం చేయాలి



16లో...

- డెంగ్యు, మలేరియా వ్యాధులు ప్రబలకుండా చర్యలు
- వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలి
- స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో మొక్కలు నాటిన కమీషనర్, కలెక్టర్
- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్ అండ్ డైరెక్టర్ విపి.గౌతమ్

# బకాయి పడ్డ బిల్లులు



- ముందుకు సాగని మరుగుదొడ్ల నిర్మాణం
- బిల్లులు రాక అప్పుల పాలు
- గ్రామాల్లో కొనసాగుతున్న సర్వే
- బిల్లుల చెల్లింపుకు డిమాండ్

8లో...

**ప్రభాతవార్త, సూర్యాపేట:**

సంపూర్ణ పారిశుధ్యంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించి పలు కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. శ్రమదానము, స్వచ్ఛభారత్, స్వచ్ఛ ధనము పచ్చదనము తదితర కార్యక్రమాలను ప్రవేశపెట్టి గ్రామాల్లో పారిశుధ్యాన్ని నిర్మూలించేందుకు చర్యలు తీసుకుంటుంది. ప్రతి ఇంట్లో మరుగుదొడ్లను నిర్మించుకోవాలని ఎవరు కూడా బహిర్భూమికి బయటకు వెళ్లకుండా ఉండేందుకుగాను మరుగుదొడ్ల నిర్మా ణానికి ప్రాధా న్యత ఇచ్చారు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం పోటీలు పడి మరుగుదొడ్ల నిర్మాణము చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఎంతోమంది ప్రజలు ముందుకు వచ్చి మరుగుదొడ్లను నిర్మించుకున్నారు. బిల్లులు బకాయి పడటంతో బావురు మంటున్నారు. నల్లగొండ జిల్లాను బహిరంగ మల విసర్జనహిత జిల్లాల నాలుగు సంవత్స రాల క్రితమే ప్రక టించారు. అయి నప్పటికీ నేటికీ మరుగుదొడ్లు నిర్మించు కున్న ఎంతో మందికి బిల్లులు రాకపోవడంతో ఇబ్బంది తుపడు తున్నారు. ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నారు. నిర్మాణాలన్నీ కాగితాలకే





16 వ పేజీలో..

# గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే సుంకిశాలకు ముప్పు

**నాగార్జునసాగర్ 09 ప్రభాతవార్త**

సుంకిశాల ప్రాజెక్టు కూల డానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతే కారణమని మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వ రరావు ఆరోపించారు. శుక్రవారం నాడు తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మరో మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు, శాసనమండలి చైర్మెన్ గుత్తా సఖేందర్‌రెడ్డి శుక్రవారం నాడు సుంకిశాలలో పర్యటించారు. సుంకిశాలలో నిర్మించిన ప్రాజెక్టు కూలిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సంద ర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బిఆర్ఎస్ నేతలు టార్గెట్‌గా సంచలన ఆరోపణలు చేశారు. తొలుత మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ జరిగిన సంఘటన చిన్నది, నష్టం కూడా తక్కువే. ఆ నష్టాన్ని కాంట్రాక్టర్ భరిస్తారు. ప్రజలకు, ప్రభుత్వానికి ఏలాంటి నష్టం లేదు. ప్రాజెక్టు పూర్తి కాలేదు. నిర్మాణంలో లేదు. నిర్మాణం పూర్తి కావడానికి ఒకటి రెండు నెలలు పట్టేది. ప్రస్తుతం నిర్మాణం ఆలస్యం కానుంది. గత ప్రభుత్వం ఎస్ఎల్‌బిసి పూర్తి చేయలేదు. ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టు ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేస్తాం. డిండి ఎత్తిపోతల పథకం కూడా పూర్తి చేస్తాం. బిఆర్ఎస్ నాయకులు ఎందుకు

# ఆభరణాల చోరీ కేసును ఛేదించిన చౌటుప్పల్ పోలీసులు

- రూ.1.27 కోట్ల విలువచేసే 1832 గ్రాముల బంగారు ఆభరణాల స్వాధీనం
- ఒకరిని అరెస్టు, పరారిలో మరో ఇద్దరు
- చౌటుప్పల్ పోలీసులను అభినందించిన సిపి సుధీర్‌బాబు

2లో...



**చౌటుప్పల్, ఆగస్టు 9 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో టిఫిన్ కోసం నిల్చున్న బస్సులో నుంచి భారీ ఆభరణాల బ్యాగును అపహరించిన దొంగల ముఠాను శుక్రవారం చౌటుప్పల్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి అపహరణకు గురైన సుమారు రూ.1,26,88,432 విలువచేసే 1832 గ్రాముల బంగారంను స్వాధీనం చేసుకున్నారు. కేసులో ఎ-3 నిందితుడైన సోని ఠాకూర్(22)ను అరెస్టు చేశారు.

# విద్యార్థులకు సాధనే మార్గం

**జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే**

**భువనగిరి ప్రభాతవార్త:**

చదువే ముఖ్యమని, సాధనే మార్గమని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే విద్యార్థులకు సూచించారు. శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వేడుకలు జరిగాయి. వివిధ గిరిజన సంక్షేమ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ




16లో...



9లో...

# మోడల్ కాలనీ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత లోపిస్తే చర్యలు

- 1000 మంది మేస్త్రీలు, కూలీలతో పనులు వేగవంతం చేయాలని ఆదేశం
- నవంబర్ చివరి నాటికి ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలి

# ఆభరణాల చోరీ కేసును ఛేదించిన చౌటుప్పల్ పోలీసులు

**మొదటి పేజి తరువాయి :**

శుక్రవారం రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో సిపి ఎం.సుదీర్‌బాబు కేసు వివరాలను మీడియాకు వెల్లడించారు. గత నెల 26న హైద్రాబాద్ నుంచి సుమాఇరు 609.250 గ్రాముల 30 నల్లపూజలు, 20.380 గ్రాముల హారము, 125.40 గ్రాముల 7 నల్ల పూజలు, 30 గ్రాముల బరువు గల నల్లపూసలు 30 ఆభరణాలతో కూడిన బ్యాగును తీసుకుని ఆరేంజ్ ట్రావెల్స్‌లో ఎడి జ్యూవెలరీస్‌కు చెందిన ఉద్యోగి అయిన పురోహిత్ భరత్‌కుమార్ ఆంధ్రప్రదేశ్‌కు బస్సు నెం.ఎపి 02 ఎ 9687లో బయలుదేరారు. మున్సిపాలిటీలోని లక్కారం సమీపంలో గల తాజో టిఫిన్స్ సెంటర్ వద్ద బస్సును నిలిపారు. ఆ సమయంలో ఎ-1 అలీఖాన్ తండ్రి హాసన్ ఖాన్ ధర్మపురి మండలం ధార్ జిల్లా, మధ్యప్రదేశ్‌కు చెందిన వ్యక్తి, ఎ-2 నిందితుడు అస్లాం ధార్ జిల్లా, మహారాష్ట్రకు చెందిన వ్యక్తి (వీరిని ఇంకా గుర్తించలేదు).తో కలిసి ఎ.3 నిందితుడూన సోని ఠాకూర్ బస్సులోకి ఎక్కి సదరు ఆభరణాలు కలిగిన బ్యాగును అపహారించుకెళ్లారు.





20 నిమిషాల తర్వాత బస్సులోకి ఆభరనాలను తీసుకెళ్తున్న ఎడి జ్యూవెలరీ ఉద్యోగి ఎక్కి చూడగా సదరు బ్యాగు కన్పించకుండా పోయింది. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సదరు దోపిడికి పాల్పడిన దుండగులు నిత్యం వివిద ప్రాంతాలకు ఆభరణాలను, బంగారంను రవాణా చేసే వ్యక్తులను అనుసరించి ముఖ్యమంగా ఆరేంగ్ ట్రావెల్స్‌ను టార్గెట్‌కుగా పెట్టుకుని భోజనాలు, టిఫిన్స్, రాత్రి భోజనం కోసం బస్సులు నిలుపుదల చేసిన సమయాల్లో దోపిడీకిలకు పాల్పడుతున్నట్లు సిపి తెలిపారు. చోరీ చేసిన వెంటనే వాహనాలకు గల నెంబర్ ప్లేట్లను మార్చి నకిలీ పేట్లను పెట్టుకుని పరారి అవుతున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న తర్వాత కర్నాటక, మమారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు నాలుగు బృందాలుగా విభజించి కేసును ధర్యాప్తు చేయించారు. కాగా సిపి సూచన మేరకు భువనగిరి జోన్ డిసిపి రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు తక్కువ సమయంలోనే నిందితులను పట్టుకుని ఆభరణాలను స్వాదీనం చేసుకున్న అడిషనల్ డిసిపి లక్ష్మీనారాయణ, చౌటుప్పల్, భువనగిరి ఎసిపిలు పటోళ్ల మధుసూదన్‌రెడ్డి, రవికిరణ్‌రెడ్డి, చౌటుప్పల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ వి.అశోక్‌రెడ్డి, మసియోద్దిన్, ఎస్‌ఐ కె.యాదగిరి, తకియోద్దిన్, జి.శ్రీనివాస్‌లతో పాటు చౌటుప్పల్ పోలీస్ బృందాన్ని ఆయన అభినందించారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో విగ్రహాల ప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజలు

*రాజాపేట ప్రభాతవార్త:*





శ్రీ శివలింగం శ్రీ వాసవి అమ్మవారు శ్రీ సంతానం నాగేంద్ర స్వామి వర్లా విగ్రహాల ప్రతిష్ట పురస్కరించుకొని శుక్రవారం అత్యంత శక్తివంతమైన మహిమగల కోరిన కోరికలు తీర్చే అతి పురాతన శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో విశేష పూజలు జరిగాయి. ఆలయ ట్రస్ట్ సభ్యులు అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో శ్రీ లక్ష్మీ గణపతి ఉపసకులు బ్రహ్మశ్రీ తెగుళ్ల శ్రీనివాస శర్మ ఈ విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా నాళ్ల శేఖర్ పద్మ దంపతులు పూజలో పాల్గొన్నారు. మొదటగా గణపతి పూజ నిర్వహించిన అనంతరం ప్రతిష్ట మూర్తుల పూజలు కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా చేపట్టారు. శ్రీ శివలింగం, శ్రీ వాసవి అమ్మవారు, శ్రీ సంతాన నాగేశ్వర స్వామివార్ల విగ్రహాల ఏర్పాటు స్థలాన్ని ఖరారు చేశారు. అనంతరం వేద ఆశీర్వచనము తీర్థ ప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న దంపతులు భక్తులు అందరూ పూజా కార్యక్రమాలో పాల్గొని నారికేల సమర్పణ చేశారు.

# ఆర్ష విద్యాధర బిరుదుతో తీగుళ్ల శ్రీనివాస్ శర్మకు సత్కారం

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ లక్ష్మీ గణపతి ఉపసకులు బ్రహ్మశ్రీ తీగుళ్ల శ్రీనివాస శర్మకు అరన విద్యాధర బిరుదును ప్రకటిస్తూ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. శుక్రవారం ఆలయంలో ప్రస్తుత సభ్యులు అభివృద్ధి సేవ కమిటీ సభ్యులు భక్త బృందం శ్రీనివాస శర్మకు సత్కారం చేసి ప్రశంసా పత్రం ఫోటోను అందజేసి ఆశీర్వచనం పొందారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. జూన్ 21వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఆలయంలో లక్షల లక్ష్మీ గణపతి హోమం నిర్వహించి ఆలయానికి మరింత మహిమను ఆయన అందజేశారు. ఆలయానికి మరింత శక్తిని అందజేసినట్లు ఆలయ నిర్వాహకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో నల్ల శేఖర్ పద్మ, బెజుగం శ్రీనివాసులు సరిత, బెజిగం శ్రీనివాసులు రాజేశ్వరి, బెజిగం చంద్రశేఖర్ స్వప్న, పెద్ది సంతోష్ సంతోషిని, బుడుమ సత్యనారాయణ పద్మ, బుడుమ నిశాంత్, మానస, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల సమయానికి అనుగుణంగా బస్సులు నడపాలి

## పిడిఎస్‌యు




*రాజాపేట ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల నుండి పట్టణ కేంద్రాలకు విద్యాసంస్థల సమయానికి అనుగుణంగా బస్సులు నడపాలని డిమాండ్ చేస్తూ రాజాపేట మండల కేంద్రంలో పిడిఎస్‌యు ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ దామోదర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు పంగ రవి మాట్లాడుతూ.. విద్యారంగంలో సమస్యలు కుప్పలు తెప్పలుగా పెరిగిపోతున్నాయని, వాటిని పరిష్కరించడంలో ప్రభుత్వాం విఫలం అవుతుందని ఆరోపించారు. విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించకుండా అరకొర నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యాసంస్థలను మరింత నిర్వీర్యం చేస్తున్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్, రియంబర్స్మెంట్ విడుదల చేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా స్కాలర్షిప్‌లు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యాశాఖలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు ఫిలప్ చేయాలని, ప్రభుత్వ విద్యా సంస్థలను కార్పొరేట్ విద్యాసంస్థలు దీటుగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ రాష్ట్ర నాయకులు బూడిద శ్రవన్ కుమార్, జిల్లా నాయకులు తుంగ శ్రవణ్ కుమార్, గుండె రమేష్, మండల నాయకులు చింతల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 11న విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనం ప్రారంబోత్సవం

*నేరేడుచర్ల ఆగష్టు 9 ప్రభాతవార్త*

నేరేడుచర్లలో నూతనంగా నిరి ్మంచిన వి శ్రాంత ఉద్యోగుల సంఘం భవనాన్ని ఈనెల 11న ప్రారంబించనున్నట్లు వి శ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు చింతకుంట్లపూర్ణచంద్రారెడ్డి, ప్రదాన కార్యదర్శి పోతుగంటి సత్యనారాయణలు శుక్రవారం తెలిపారు. కొణతం గోపిరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కొణతం కృష్ణారెడ్డి సంధ్య దంపతులు అయ్యప్ప స్వామి ఆలయం వెనుక సంఘ భవన నిర్మాణానికి 125 చ.గజములస్థలాని ్న విరాళంగా ఇవ్వగా నూతన భవనాన్ని నిర్మించారు. ఈ భవన ప్రారంభోత్సవానికి రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ శాసనసభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మా వతిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంటకండ్ల దామోదర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య, జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి సుదర్శన్, జిల్లా ప్రదాన కార్యర్శి బొల్లం రాంబాబు, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, మార్కెట్ కమిటి చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి, వైస్ చైర్మన్ అలక సరిత, మారె ్కట్‌కమిటి వైస్ చైర్మన్ సురేష్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు.

# అర్హులైన రైతులందరికీ రుణ మాఫీ

## -పంట పండించే రైతుకే రైతు భరోసా నిధులు

## -వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

*కోదాడ ప్రభాతవార్త:*

రైతులు వరి పంట కంటే ఎక్కువ ఆదాయం వచ్చే ప్రత్యామ్నాయ పంటలు పండించడానికి మొగ్గు చూపాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డితో కలిసి రైతులతో సమావేశమై మాట్లాడారు. ఈ సందర్భంగా రైతు రుణమాఫీ, రైతు భరోసా, వరి పంటకు బోనస్ ఇతర ప్రభుత్వ పథకాలకు సంబంధించి రైతుల నుండి సలహాలు, సూచనలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రైతు భరోసా నిధులు నిజంగా పంట పండించే రైతుకు అందాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని, గత ప్రభుత్వం చేసిన తప్పులు తమ ప్రభుత్వం చేయదన్నారు. ఇంకనూ నాలుగు జిల్లాల్లో రైతుల నుండి అభిప్రాయాల సేకరణ జరుగుతుందని, ఆ వెంటనే రైతులందరికీ ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేస్తామన్నారు. మూడో విడత రుణమాఫీ నిధులు ఆగస్టు 15న విడుదల చేస్తామని, ఇంకా అర్హత కలిగి రుణమాఫీ కానీ రైతుల జాబితాను సేకరించి తప్పులను సరిచేసి 15 తర్వాత అందరి రుణాలు మాఫీ చేస్తామని తెలిపారు. ఈ సీజన్ నుంచే సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామన్నారు. అదేవిధంగా రైతులు యూరియా, పురుగు మందులను అధికంగా వాడకం తగ్గించాలన్నారు. పామాయిల్ తోట సాగు చేసే రైతులకు ప్రభుత్వం నుంచి రూ.55వేలు సబ్సిడీని అందజేస్తున్నామని, రైతులందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ఎర్నేని బాబు, ఆర్డివో సూర్యనారాయణ, వ్యవసాయ అధికారి రజిని, ఇర్ల సీతారాం రెడ్డి, బచ్చు అశోక్, ముస్తఫా, బాగ్దాద్, శేషు, శమి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ నిషేధం కోరుతూ ఇంటింటి ప్రచారం

*రాజాపేట ప్రభాతవార్త:*

స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రమైన రాజాపేటలో ప్లాస్టిక్ నిషేధం కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారి ఎంపీఓ ఆవుల కిషన్ పాల్గొన్నారు. పారి శుధ్యంతో పాటు ప్లాస్టిక్ నిషేధం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.





# మధ్యాహ్న భోజనంకు నాణ్యమైన బియ్యం అందించాలిః ఎస్ఎఫ్ఐ

**హాలియా, ప్రభాతవార్త. అగస్టు 9:**

విద్యార్థులకు అందిస్తున భోజనంకు నాణ్యమైన బియ్యం అందించాలని ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరే రమేస్‌లు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని పలు విద్యా సంస్థల్లో ఎస్ఎఫ్ఐ సభ్యత్వాన్ని నిర్వహించి, హాలియాలోని ప్రభుత్వ పాఠశాలలో మద్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లా డుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నటువంటి విద్యార్థులకు మధ్యాహ్న భొజనవకు నాణ్యమైన బియ్యం రాక ఏజెన్సీలో వండుతున్న అన్నం తినలేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. హాస్టల్‌లో ఉండి చదువుకుంటున్న విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభమై నెలలు గడుస్తున్నా నేటి వరకు నోట్ పుస్తకాలు, బట్టలు, దుప్పట్లు, ఇవ్వలేదన్నారు. జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్ విద్యార్థినులకు మంచి బియ్యం, నోట్ పుస్తకాలు, బట్టలు, దుప్పట్లు, పంపిణీ చేసే విధంగా కృషి చేయాలని




డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వర్షిత్, జానీ, అంజలి, అఖల్, మహేస్, అరవింద్, అంజనేయులు, మహేందర్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన

**చౌటుప్పల్, ఆగస్టు 9 ప్రభాతవార్త**



చౌటుప్పల్ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శ్రావణ మాస తొలి శుక్రవారం సందర్భంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో దేవాలయ కమిటీ పర్యవేక్షణలో కాశీ నుంచి ప్రత్యేకంగా తీసుకువచ్చిన శ్రీ యంత్రాలపైన మహిళా భక్తులచే సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. వేద పండితుల మంత్రోత్స వాల మధ్య కన్నుల పండుగగా నిర వ్వహించారు. ఈ కార్యక్రమంలో త్రప్యేకంగా శ్రీ లలితాదేవి సహస్రనామ స్తోత్రం పారాయణం, శ్రీ మహాలక్ష్మి అష్టోత్తర శతనామావళి పూజా కార్యక్రమాలకు సుమారు 400 మంది మహిళలు పాల్గొని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, గ్లోబల్ ఫ్యామిలీ ప్రతినిధులు గున్నా రాజేందర్‌రెడ్డి, యానాల ప్రభాకర్‌రెడ్డి, కేవిపి కృష్ణారావు, వెన్‌రెడ్డి సంధ్య, ఉజ్జిని మంజుల, బొబ్బిళ్ల సంధ్య, పోలోజు శ్రీలత, ముటుకుల్లోజు నీరజ, యానాల రాధిక, బత్తుల లత, కామిశెట్టి శ్రీదేవి, గుర్రం విమల, బొబ్బిళ్ల మాధవి, దాడి పద్మ, బొడ్డు నిర్మల, ఉప్పల కుసుమ, రాజపేట శ్రీలత, జెల్లా జ్యోతి, సింగిరెడ్డి రజిత, చెవ్వగోని కవిత, మన్నె శివరాణి, శ్రీవాణి, లవకుమారి, స్వప్న,ఆలయ కమిటీ ప్రతినిధులు బొబ్బిళ్ల మురళి, కాంశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేశం, పోలోజు శ్రీలత శ్రీనివాసచారి, తూర్పాటి నర్సింహా, ఆలయ ప్రధాన అర్చకులు పెద్ది సుధాకర్ శర్మ, కిషోర్‌శర్మ తదితరులున్నారు.

# బంగ్లాదేశ్‌లో హిందువులు, హిందూ మహిళలపై దాడులు హేయమైన చర్య

**చౌటుప్పల్, ఆగస్టు 9 ప్రభాతవార్త**



బంగ్లాదేశ్ దేశంలో హిందువులపై, హిందూ మహిళలపై జరగుతున్న ఆకృత్యాలను, మారనకాండను నిరసిస్తూ నిరసనగా శుక్రవారం బిజెపి పట్టణ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హిందువులపై జరగుతున్న దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దోనూరి వీరారెడ్డి, దూడల భిక్షం, పోలోజు శ్రీధర్‌బాబు, చినుకని మల్లేశం, సుర్వి రాజు, బాతరాజు సత్యం, బత్తుల జంగయ్యగౌడ్, ఆలె చిరంజీవి, ఊడుగు వెంకటేశం, కాసుల వెంకటేశం, ఉబ్బు బుచ్చయ్య, కట్ట కృష్ణ, రాదారపు సత్తయ్య, సంపత్, సుధాకర్‌రెడ్డి, దిండు భాస్కర్, పబ్బు వంశీ, పక్కీరు శ్రీనివాస్‌రెడ్డి, తేలుకుంట్ల శ్రీధర్, నల్ల శివప్రసాద్, వరగంటి భానుప్రకాష్, గోశిక నరహరి, శ్రీశైలం, రేఖ జంగయ్య తదితరులున్నారు.

# ముత్యాలమ్మ ఆలయ అర్చీ నిర్మాణ పనులు ప్రారంభం

**చౌటుప్పల్, ఆగస్టు 9 ప్రభాతవార్త**

ఆలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. తంగడపల్లి రోడ్డు నుంచి ముత్యాలమ్మ గుడికి వెళ్లే దారిలో 17వ వార్డు కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్ తండ్రి గోపగోని భిక్షమయ్య, ఆయన భార్య గోపగోని సుజాతల జ్ఞాపకార్థం నిర్మిస్తున్న ముఖద్వారాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార ్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, స్థానిక కౌన్సిలర్ సందగళ్ల విజయ సతీష్‌గౌడ్, కొయ్యడ సైదులు, పోలోజు శ్రీధర్‌బాబు, బొడిగె బాలక్రిష్ణ, తాడూరి పరమేష్, అంతటి బాలరాజు, కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, ఉబ్బు వెంకటయ్య, చింతకింది అంజయ్య, గుజ్జుల సురేందర్‌రెడ్డి, బత్తుల లక్ష్మయ్య, ఒరగంటి బోవయ్య, నల్ల పర్వతాలు, బడుగు లక్ష్మయ్య, తోర్పునూరి నర్సింహా, లింగస్వామి, శ్రీధర్‌చారి, మహేందర్, రవి, శ్రీకాంత్, మహేష్, శివ తదితరులున్నారు.



# ఘనంగా నాగుల పంచమి వేడుకలు

**హాలియా, ప్రభాతవార్త. అగస్టు 9:**

అనుముల మండలంలో, హాలియా మున్సిపాలిటీలో నాగుల పంచమి వేడుకలన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా హాలియాలోని శ్రీ స్వయంభూ వెంకటేశ్వర స్వామి అలయంలో మహిళలు తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలయంలోని పుట్ట వద్ద మహిళలు పసుపు, కుంకుమలతో పూజా నిర్వహించి పుట్టలో పాలు పోశారు. అదే విదంగా మండలంలోని వివిధ గ్రామాల్లో నాగదేవతకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంల మహిళా భక్తులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# 54 క్వింటాళ్ళ రేషన్‌బియ్యం పట్టివేత

**రామన్నపేట, ఆగస్టు9 ప్రభాతవార్త**



మండలంలోని సిరిపురం గ్రామ శివారులో నర్సిరెడ్డి అనే రైతుకు చెందిన వ్యవసాయ బావివద్ద మహే ంధర్ అనే వ్యక్తి నిల్వ ఉంచిన 54 క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని శుక్రవారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు సి.ఐ గౌస్ దాడి చేసి స్వాధీనం చేసుకుని, నిల్వ చేసిన మహేంధర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**మిర్యాలగూడ, ఆగస్టు 9 ప్రభాతవార్త**



మిర్యాలగూడ రైల్వేస్టేషన్ సమీపంలో ఒక గుర్తు తెలియని మృతదేహాన్ని శుక్రవారం పట్టణంలోని ప్రకాష్‌నగర్‌కు చెందిన యువకులు అంగోతు భరత్, మహ్మద్ రఫీలు చూసి మిర్యాలగూడ రూరల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ నరేష్‌కుమార్ తెలిపినవివరాల ప్రకారం..సుమారు 20 రోజుల కింతం 50 ఏళ్ల వయసు ఉన్న ఓ వ్యక్తి క్రిమిసంహారక మందు తాగి అత్మహత్య చేసుకుంటున్నట్లుఅనవాళ్లు గుర్తించామన్నారు. మృతుని శరీరం కుళ్లినస్థితిలోఉండగా పోస్టుమార్టం నిమిత్తం ఏరియా అసుపత్రికి తరలించి విచారిస్తున్నట్లు పేర్కొన్నారు.స్థానిక కౌన్సిలర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

## అతివేగం అజాగ్రత్తలే ప్రమాదానికి కారణం

**నార్కట్‌పల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త**



అతివేగంగా అజాగ్రత్తగా కారు నడపడంవల్ల వ్యక్తి మతి చెందిన ఘటన గురువరాం రాత్రి నార్కట్‌పల్లి మండల పరిధిలోని ఎ.పి.లింగోటం గ్రామంలో చోటు చేసుకుంది.పోలీసులు తలెఇపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ రాష్ట్రానికి చెందిన ఏలూరు జిల్లా భీమడోలు గ్రామానికి చెందిన కర్నాటి నాగరాజు(29) తండ్రి ఆంజనేయులు కుల సగర, ఉప్పర తాపి మేస్త్రీ అదే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులతో కలిసి గురువారం ట్రాలీ బండిలో మొక్కజొన్న కంకులు లోడ్ చేసుకుని ఏలూరు వెళుతూ ఎ.పి.లింగోటం గ్రామ శివారులో రాత్రి భోజనం చేయడానికి విస్తరాకులు తీసుకుని రోడ్డు దాటి వస్తుండగా జాతీయ రహదారి 65పై హైదరాబాదు నుండి విజయవాడ వెళుతున్న టిఎస్09ఎఫ్‌సి7237 కారు డ్రైవర్ అతివేగంతో అ.ఆగ్రత్తగా బండి నడిపి అతనిని ఢీకొట్టగా తలకు , వంటికి తీవ్ర గాయాలయి అక్కడిక్కడే మృతి చెందాడు.మృతుని సోదరుడు కర్నాటి వెంకటేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థాణిక ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు.

# గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**కోదాడ ప్రభాతవార్త:**

ప్రభుత్వ నిషేధిత గంజాయి అమ్ముతున్న వ్యక్తిని పట్టణ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. పట్టణ సీఐ రాము తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని మతానగర్‌కు చెందిన బత్తుల సాయికుమార్ గాంధీ నగర్‌కు చెందిన కొత్తపల్లి గోపి వద్ద 25 గ్రాముల గంజాయిని కొని, కోదాడ బస్టాండ్ ఎదురుగా ఉన్న వీధిలో అమ్ముతున్నట్లు పక్కా సమాచారం తెలియగా సాయికుమార్‌ను, అతనికి సహకరించిన ముదుసు సైదబాబును అదుపులోకి తీసుకున్నట్లుగా తెలిపారు. పంచనామా నిర్వహించి వారి వద్ద నుండి 25 గ్రాముల గంజాయిని, ఒక ఆటోను, రెండు సెల్ ఫోన్స్‌ను స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు ఇలా ఎవరైనా గంజాయి సేవించినా, విక్రయించినా అమ్మినా సదరు వ్యక్తులపై చట్ట రీత్యా చర్యలు తీసుకోబడతాయన్నారు.

# గ్రామాల్లో దోమల బెడద

**–నివారణ చర్యలు తీసుకుంటున్న అధికారులు**

*నడిగూడెం, ఆగష్టు09, ప్రభాతవార్త :*

గ్రామాల్లో రోజురోజుకు దోమల బెడత తీవ్రమైవుతంది. దీంతో మలేరియా, టైఫాయిడ్ డెంగ్యూ జ్వరాలు పెరుగుతున్నారు. వర్షాలకు వీధి రోజుల తరబడి వర్షపు నీరు నిల్వ ఉంటుంది. దీంతో పారిశ్ధ్యం లోపించి ఈగలు, దోమలు వృద్ధి చెందుతున్నాయి. జ్వరం, కీళ్ళు, ఒళ్ళునొప్పులతో బాధపడుతున్నారు. రోజు రోజుకు దోమల బెడద పెరుగుతుందే తప్ప గగ్గడం లేదు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు గ్రామాలలో పర్య టిస్తూ దోమల నివారణ చర్యలు తీసుకుంటున్నారు. గ్రామ పంచాయతీతతో సమావేశాలు నిర్వహిసూ పారిశుద్ధ్యం లేకుండా లేకుండా చూడాలని ఆదేశిస్నుఆ్నరు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు దోమల కాటుకు గురై సీజనల్ వ్యాధులు వ్యాపించడంతో జ్వరాల భారినపుడుత్నారు. దోమల నివారణ మందులను పిచికారి చేస్తున్నారు. వారానికి ఒకసారి దోమల నివారణకు ఫాంగింగ్ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. నేటికి ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో దోమల బెడద పెరుగుతుంది. వ్యాధుల భారిన పడుతున్నారు. గుంతల్లో నిలిచిన నీటిని తొలగిస్తున్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు. దోమల నివారణకు అదికారులు ఫాంగింగ్ యంత్రాలను ఉపయోగించడం లేదని అంటున్నారు. నిధులు లేకపోవడంతో వాటిని గ్రామపంచాయతీ కార్యాలయంలోనే ఉంచుతున్నారు. రోజురోజుకు దోమల బెడద పెరిగి దోమకాటుకు గురైన వారు వ్యాధుల భారిన పడుతున్నారు. అధికారులు స్పందించిన దోమల నివారణ చర్యలను చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# ఎత్తిపోతల పథకం నీరు విడుదల

*నడిగూడెం, ఆగష్టు09, ప్రభాతవార్త :*

మండలంలోని ఎల్35 ఎత్తిపోతల పథకం నీటిని శుక్రవారం ఎన్ఎస్పీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ ఏఈ దుర్గయ్య విడుదల చేశారు. నాలుగు గ్రామాల్లో రైతులకు ఈ లిఫ్ట్ ద్వారా సాగునీటి సౌకర్యం కలగనుంది. బృందావనపురం, వేణుగోపాలపురం, నారాయణపురం, సిరిపురం గ్రామాల్లోని వ్యవసాయ భూములకు సాగునీరు అందుతుంది. ఎత్తిపోతల ద్వారా నీరు విడుదల చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది రెండు పంటలు సాగు చేసుకోవచ్చునని పేర్కొంటున్నారు. కొంతకాలంగా ఎత్తిపోతల పథకం కింద నిర్దేశించిన ఎకరాలకు నీరు అందక రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ ఏడాది సకాలంలో నీరు విడుదల చేయడంతో ఆశించిన పంట దిగుబడి



పొందవచ్చునని భావిస్తున్నారు. కార్యక్రమంలో నడిగూడెం మాజీ సింగిల్విండో చైర్మన్ పుట్ట రమేష్, మాజీ సర్పంచ్ వీరారెడ్డి, మాజీ నీటి సంఘం చైర్మన్ మండల అత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మునగాల మండలంలో వనమహోత్సవం

*మునగాల ప్రభాతవార్త:*



స్వచ్ఛధనం పచ్చదనంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వన మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, నాటిన మొక్కలను పెంచే బాధ్యత తీసుకోవాలన్నారు. పర్యావరణ కాలుష్యాన్ని నివారించాలంటే మొక్కలు ప్రధాన మన్నారు. భవిష్యత్తులో పర్యావరణం రక్షించుకోవాలంటే నేడు నాటే మొక్కల పైనే ఆధారపడి ఉంటుందన్నారు. మునగాల మండలంలోని భారఖత్ గూడెం, గణపవరం, జగన్నాధపురం, తాడ్వాయి తదితర గ్రామాల్లో మొక్కలు నాటారు. పాఠశాలలో గ్రామాల్లో స్వచ్ఛదానం పచ్చదానం కార్యక్రమాన్ని చేపట్టారు. తొలుత తహసిల్దార్ ఎంపీడీవో ఆంజ నేయులు, రమేష్ దీన్ దయాల్ మొక్కలు నాటి ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో ఏపీవో శైలజ, డాక్టర్ రవీందర్, హెచ్ఎం దీప రాణి, కార్యదర్శులు శ్వేతా, చంద్రశేకర్, సరస్వతి, షబానా తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి మొక్కల పంపిణీ

*కోదాడ ప్రభాతవార్త:*

స్వచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా 5వ రోజు మున్సిపల్ పరిధిలోని ఉత్తమ్ పద్మావతి నగర్లో ప్లాంటేషన్, ఇంటింటికి మొక్కలు పంపిణీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ సామినేని ప్రమీల మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ నాటిన మొక్కను బతికించు విధ ముగా చర్యలు చేపట్టాలని, ప్రజలు కూడా తమ వంతు బాధ్యత వహించి మొక్కలను సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, 8వ వార్డు కౌన్సిలర్ బానోతు వెంకటరమణ, అలుగుబెల్లి బాల్ రెడ్డి, మేనేజర్, ఇంచార్జ్ కమిషనర్ రమేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ పి.యాదగిరి, బి.భవాని, మెప్మా రిసోర్స్ పర్సన్, వార్డు ఆఫీసర్, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# యూరియా కొరత లేదు


*నడిగూడెం, ఆగష్టు09, ప్రభాతవార్త :*

జిల్లాలో యూరియా కొరత లేదని 35వేల టన్నుల బఫర్ స్టాక్ రెడీగా ఉందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్రెడ్డి అన్నారు. నడిగూడెం మండలంలో శుక్రవారం క్రాఫ్ బుకింగ్ను పరిశీలించారు. ఇన్ఫుట్ డీలర్ షాపులను కూడా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్రెడ్డి మాట్లాడుతూ .. రైతులు తొందరపడి ముందుగా యూరియా కొని కృత్తిక కొరతకు కారణం కావద్దని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కావాల్సినంత యూరియా పంపేందుకు సిద్ధంగా ఉందన్నారు. పంటల నమోదు కార్యక్రమాన్ని సక్రమంగా చేయాలని త్వరితర గతిన పూర్తి చేయాలన్నారు. ఎరువుల దుకాణాల్లో నిల్వలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. డీలర్లు ఎరువులను ఎమ్మార్పీ ధరలకు అమ్మాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి దేవప్రసాద్, ఏఈవో పిచ్చయ్య, వినోద్, తదితరులు పాల్గొన్నారు.



# చంద్రతేజ విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 9:*



అనుముల మండలం పంగవానికుంటతండాకు చెందిన ఎస్పీ ( అడ్మిన్ అక్టోపస్) మెగావత్ వెంకటేశ్వర్లునాయక్ కుమారుడు దివంగత క్రిర్తిశేషులు చంద్రతేజ విగ్రహా అవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి శుక్రవారం పాల్గొన్నారు. ఈసందర్భంగా చంద్రతేజ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దశరథనాయక్, యువ నాయకులు శ్రావణ్కుమార్నాయక్, కుటుంబ సభ్యులు , గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



# పండ్ల తోటల సాగును ప్రోత్సహించాలి

*నడిగూడెం, ఆగష్టు09, ప్రభాతవార్త :*

పండ్ల తోటలు, కూరగాయల తోటలు, వాణిజ్య పంటలను ప్రోత్స హించాలని మండలకాంగ్రెసన పార్టీ కార్యదర్శి ఏపూరి సుధీర్ కోరారు. శుకవారం కోదాడలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వం రావును కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో ఆకుకూరలు, కూర పంటలు, పండ్ల తోటలు సాగులేకపోవడంతో ఇరు రాష్ట్రాల నుంచి కూరగాయలను దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులకు సబ్సీడీ కింద నిధులు ఇచ్చి పంటలను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# డీఐఈవోను కలిసిన లెక్చరర్లు

*నడిగూడెం, ఆగష్టు09, ప్రభాతవార్త :*



సూర్యాపేట జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి భాను నాయక్ను శుక్రవారం తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ మర్యాద పూర్వకంగా కలిశారు. శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకుని రావాలని, పరిష్కరించేందుకు కృషి చేస్తానని, ఈ సందర్భంగా డీఐఈఓ లెక్చరర్ అసోసియేషన్ హామీ ఇచ్చారు. పలు సమస్యలను వారు డీఐఈవో దృష్టికి తీసుకుని వెళ్ళారు.

# సీపీఐ నాయకురాలు ఎలమద్ది తులశమ్మ మృతి బాధాకరం

*కోదాడ ప్రభాతవార్త:*



మున్సిపల్ పరిధిలోని తమ్మర గ్రామానికి చెందిన సిపిఐ నాయకురాలు ఎలమద్ది తులశమ్మ(90) శుక్రవారం మృతి చెందింది. సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి బత్తినేని హను మంతరావు తులసమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత రెండు తరాలుగా తులశమ్మ కుటుంబ సీపీఐ పార్టీ పక్షాన ఉంటూ అనేక ఉద్యమాల్లో పాల్గొన్న విషయాన్ని గుర్తు చేశారు. తులసమ్మ మృతి పార్టీకి తీరానిలోటని, వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులను ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో ఏఐటీయూసీ నాయకులు మేకల శ్రీనివాసరావు, సీపీఐ నాయకులు మాతంగి ప్రసాద్, బొల్లు ప్రసాద్, రామకృష్ణ, కోటేశ్వరరావు, కాటం రాజు, తులసమ్మ, కుమారులు వెంకటేశ్వర్లు, నారాయణరావులు, పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# స్వచ్ఛదనం - పచ్చదనంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి: డీఈవో

**హాలియా, ప్రభాతవార్త. అగస్టు 9:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జిల్లా విద్యాశాఖాధికారి బిక్షపతి, అనుముల మండల ఎంపీడీవో సుజాత అన్నారు. శుక్రవారం అనుముల మండలం పంగవాని కుంట వద్ద స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పరిసరాలలో ఉన్న చెత్తా చెదారం, పిచ్చిమొక్కలను తొలగించుకోవాలని తెలియజేశారు. కార్య క్రమంలో అనుముల మండల సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికి న్యాయం చేస్తాం: ఎమ్మెల్యే బాలు నాయక్

*కొండమల్లేపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:*

అర్హత గల రైతులందరికి రూ.2లక్షల రుణమాఫీ చేసి వారికి న్యాయం చేస్తామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం చివరి రోజు కావడంతో కొండమల్లేపల్లి మండలంలోని వివిధ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద రైతులకు రుణమాఫీ పత్రాలను అందజేశారు. పీఏసీఎస్ ద్వారా ఇప్పటి వరకు రెండు విడతలలో 571మంది రైతలకు 2కోట్ల61లక్షలు రుణమాఫీ చేశామని మిగతా 400మందికి మూడవ విడతలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని రైతులకు సూచిం చారు. కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ వద్ద 57మందికి రూ.61లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఒపిపణీ చేశారు. అనంతరం పెండ్లి పాకలకు వెళ్లి అధికారులతో కలిసి పెండ్లిపాకల రిజర్వాయర్ నుండి ఆయకట్టుకు నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ్మా, పీఏసీఎస్ చైర్మన్ డా.వేణుధర్ రెడ్డి, టీపీసీసీ పార్లమెంటు కోఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయ కులు దూదిపా శ్రీధర్ రెడగ్డి, జిల్లా నాయకులు పసునూరి



యుగేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ వైస్ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు ఎంఎ కైసర్‌ఖాన్, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ గందం సురేష్, డా.ఉషారాణి, పీఏసీఎస్ తిరుపతిరెడ్డి, ఎంపీడీవో రాంరెడ్డి, ఇరిగేషన్ డీఈ రమేష్, ఏఈ భాస్కర్‌రావు, ఎఫ్ఆర్‌వోలు శ్రీదేవి, భాస్కర్, కో ఆపరేటివ్ బ్యాంకు మేనేజర్ రజిత, ఏవో వెంకన్న, ఈవో డాకు నాయక్ తదితరశాఖల అధికారులు పాల్గొన్నారు.

## యువత వ్యాపారంలో ఎదగాలి : ఎమ్మెల్యే బాలు నాయక్

*కొండమల్లేపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:*



యువత స్వయం వ్యాపారలలో ఆర్థికంగా ఎదగాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణంలో హైదరాబాద్ రోడ్డులో ఉడిపి హోటల్ ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన సాయికృష్ణ షాపింగ్ మాల్‌ను ఎమ్మెల్యే బాలునాయక్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుభకార్యాలకు, పెండ్లిలకు గ్రామాల ప్రజలు హైదరాబాద్‌కు వెళ్లకుండా పట్టణంలో అన్ని రకాల బట్టలతో షాపింగ్ మాల్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని యజమాని బెలిదె రాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ్మా, పార్లమెంటు కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దూదిపాల శ్రీధర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ డా.వేణుధర్ రెడ్డిచ, జిల్లా నాయకుడు పసునూరి యుగేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఉటుకూరి వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, బెలిదె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మిల్లర్ల సీఎంఆర్ డెలివరీ ధాన్యాన్ని పూర్తి చేయాలి

*కొండమల్లేపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:*

పార్‌బాయిల్డ్ రైస్ మిల్లుల నిర్వాహకులు సకాలంలో సీఎంఆర్ డెలివరీ ధాన్యాన్ని వెంటనే పూర్తి చేసి ఎఫ్‌సీఐకి రైస్‌ను అందించాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి డీఎస్‌వో వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి మండలంలోని చిన్న అడిశర్లపల్లి గ్రామం వద్ద ఉన్నటు వంటి సాయి వెంకటేశ్వర పార్ బాయిల్డ్ రైస్ మిల్లును సందర్శించి వరి ధాన్యాన్ని పరిశీలించి మాట్లాడుతూ ఖరీఫ్ 2022-23 సంవవత్సరం, రబీ 2023-24 సంవత్సరాలకు సంబంధించినటు వంటి వరి ధాన్యాన్ని సీఎంఆర్ డెలివరీని తొందరంగా పూర్తి చేయాలని వాకాలం సీఎంఆర్ డెలివరీ 51శాతం పూర్తయిందని రబీ సీజన్ సంబంధించినటు వంటి సీఎంఆర్ డెలివరీ 67శాతం పూర్తయిందని అన్నారు. సీఎంఆర్‌డెలివరీ విషయంలో నల్లగొండ జిల్లా ముందుందని 2022-23 రబీ సీజన్‌కు



సంబంధించినటు వంటి అమౌంట్ రెమిట్ చేసే విషయంలో తెలంగాణ రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లా ముందుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డీటీసీఎస్ హనుమంత్ శ్రీనివాస్‌గౌడ్, పెద్దవూర డీటీఎస్ ముక్తా ఆలీ, మిర్యాలగూడ ఆర్ఐసీఎస్ వెంకటేశ్వర్లు, దేవరకొండ కొండమల్లేపల్లి రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు సముద్రాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి వీరస్వామికి ఎమ్మెల్యే వీరేశం అభినందనలు

**కట్టంగూర్,ఆగస్టు 9,ప్రభాతవార్త** మండలకేంద్రానికి చెందిన జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు రెడ్డిపల్లి వీరస్వామి జన్మదినం సందర్భంగా గురువారం రాత్రి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేయించారు. అనంతరం శాలువాతో అభినందించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటిసి మాద యాదగిరితోపాటు పలువురు కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరస్వామికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, మాజీ ఎంపిటిసి ఐతగోని ఝాన్సీనర్సింహగౌడ్, మిట్టపల్లి శివశంకర్, బెజవాడ సైదులు,గోశిక అంజన్‌కుమార్, సోమగాని రామకృష్ణగౌడ్, మర్రి రాజరత్నం, ముత్యాల లింగయ్య, యర్కల లక్ష్మీనారాయణగౌడ్, ఈసం లింగయ్య, గుండు శేఖర్, కోమటి దశరథ, ఐతగోని సైదులుగౌడ్, కాపుగంటి నరేష్‌లతో పాటు పెద్దఎత్తున యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని వీరస్వామికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## షాదీ ఖానా, ఖబ్రస్థాన్‌లను పూర్తి చేయండి - ఎమ్మెల్యేకు వినతి



**నార్కట్‌పల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త** నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ముస్లిం మైనార్టీ షాదీ ఖానా మరయిఉ ఖబ్రస్థాన్ లకు సంబంధించి పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేసి తమ సమస్యలను పరిష్కరించాలని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంకు స్థానిక ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్‌కె.సమ్మద్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసి విజ్ఞప్తి చేశారు.దీనిపై ఆయన స్పందించి అధికారులతో మాట్లాడి త్వరితగతిన పనులు పూర్తి చేయడానికి చేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో ఎండి రహీం అలీ, కరీం ఖాన్,జాన్ ఖాన్, యుసుఫ్, ఫయాజ్, సలీమ్, చాంద్ తదితరులు పాల్గొన్నారు.




## ఓపెన్ టెన్త్,ఇంటర్‌కు దరఖాస్తుల ఆహ్వానం

*కట్టంగూర్,ఆగస్టు 9,ప్రభాతవార్త*

ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ కోర్సులలో చేరేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కట్టంగూర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ అంబటి అంజయ్య శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఓపెన్ టెన్త్‌లో చేరేందుకు బడి మానేసి 14 సంవత్సరాలు నిండిన వారు అర్హులని, ఓపెన్ ఇంటర్‌లో చేరేందుకు పదవ తరగతి పాస్ అయిన వారు అర్హులన్నారు. అర్హులైన వారు సెప్టెంబర్ 10వతేదీలోగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఉన్నత పాఠశాలలో సంప్రదించాలని, పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 9032342063, 9553935097 నెంబర్ లలో సంప్రదించాలని జిహెచ్ఎం అంబటి అంజయ్య వివరించారు.

## ఈ బైక్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే

*చింతపల్లి,9ఆగష్టు,ప్రభాతవార్త:*



చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర నగర్‌లో బాలాజి ఈ బైక్ షోరూంను శుక్రవారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని,రానున్న కాలంలో పెట్రోల్‌తో నడిచే బైక్‌లను కొనలేని పరిస్థితి వస్తుందని అన్నారు ఈ క్రమంలో పర్యావరణ కాలుష్యం లేకుండా ఉండటానికి బ్యాటరీ బైక్‌లు ఎంతో ఉపకరిస్తాయని అన్నారు.ఈ సందర్భంగా బ్యాటరీతో నడిచే బైక్‌లను పరిశీలించి ఆయన వాటి పని తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండూరి భవాని పవన్ కుమార్,ఊరె లక్ష్మణ్,బాలాజి బైక్ పార్ట్‌నర్స్ నీలా వెంకటరమణ, ఊరె సురేష్, కొండూరు రాజేష్,ఆకుతోట నరసింహ,వారి కుటుంబ సభ్యులు ,తదితరులు ఉన్నారు.

## పద్మావతి హాస్పిటల్ ఉచిత ఓపి సేవలు

*చింతపల్లి,9ఆగష్టు,ప్రభాతవార్త:*




78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా చింతపల్లి మండలం మాల్ పట్టణ కేంద్రంలోని పద్మావతి హాస్పిటల్ నందు ఉచిత ఓపి సేవలు నిర్వహిస్తున్నట్లు చైర్మన్ రాజవర్ధన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.వైద్య రంగంలో అనుభవం కలిగిన వైదులచే ఆగష్టు నెల మొత్తం ఉచిత జనరల్ ఓపి సేవలు ,రక్త పరీక్షలపై 15 శాతం ,అలాగే మందులపై 10శాతం స్పెషల్ డిస్కౌంట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా ,అలాగే స్త్రీలకు సంబందించి ఎటువంటి అనారోగ్య సమస్యలైనా అనుభవం కలిగిన స్త్రీ వైద్యనిపుణులచే ప్రత్యేకంగా వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# డాన్‌బోస్కో కళాశాలలో ఫ్రెషర్స్‌డే సంబరాలు




**చండూరు,9ఆగష్టు,ప్రభాతవార్త:** చండూరు మున్సిపాలిటీనందు గల డాన్‌బోస్కో జూనియర్ కళాశాలలో శుక్రవారం 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశం పొందిన నూతన విద్యార్థిని విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజేష్ మాట్లాడుతూ డాన్‌బోస్కో కళాశాల గత 40 సంవత్సరాల నుండి వేలాదిమంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను కార్పోరేట్ స్థాయిలో అందిస్తుందని ,ఈ అవకాశాన్ని వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.కళాశాల ప్రిన్సిపల్ ఫాదరన బాలశౌరిరెడ్డి మాట్లాడుతూ ఈ కళాశాలలో విద్యను అభ్యసించిన అనేకమంది విద్యార్థులు వివిధ రంగాలలో తమ సేవలను అందిస్తున్నారని,ఈ కళాశాల విద్యార్థులకు విద్య, విజ్ఞానం, క్రమశిక్షణ అందిస్తుందని విద్యార్థులు అన్ని రంగాలోల అభవృద్ధి చెందే విద్యా బోధన చేస్తుందని,ఈ అవకాశాను వినియోగించుకుని విద్యార్థులు ఉన్నతస్థాయి ప్రతిభావంతులు కావాలని ఆకాంక్షించారు. ఫ్రెషర్స్‌డే సందర్భంగా విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలతో అలరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అద్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సతీమణి పుట్టినరోజు వేడుకలు

**చండూరు,9ఆగష్టు,ప్రభాతవార్త:** మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సతీమణి లక్ష్మి రాజగోపాల్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం చండూరు మున్సిపాలిటీలో టౌన్‌పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్,ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు,మాజి సర్పంచ్‌లు కోడి గిరిబాబు, కల్మికొండ జనార్థన్ , అబ్బానబోయిన లింగయ్య,నల్లగంటి మల్లేష్, రామ్మూర్తి,కల్లెట్ల మారయ్య, పన్నాల లింగయ్య ఐతరాజు మల్లేష్,గండూరి జనార్థన్ ,బోడ వెంకటేశం,ఇరిగి వెంకటేష్,చంద్రశేఖర్,చొప్పరి రాజు చరణ్, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# హర్ తిరంగా అభియాన్



**చండూరు,9ఆగష్టు,ప్రభాతవార్త:** హర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బిజెపి పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ అధ్యక్షతన ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు.సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు యాస అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన హర్ తిరంగా యాత్రలో భాగంగా 10,11 తేదీలలో విగ్రహాల పరిశుభ్రత11-13 తేదీలలో తిరంగా యాత్ర ర్యాలీ ,13-15 తేదీలలో తిరంగా ఉత్సవ్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు,రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం,జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ,సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు,జిల్లా నాయకులు సముద్రల వెంకన్న, భూతరాజు శ్రీహరి,కటకం నరేష్,దోటి శివ కుమార్,వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం-పచ్చదనం

..సీజనల్ వ్యాధులపై అవగాహన

**చండూరు,9ఆగష్టు,ప్రభాతవార్త:**



స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జెడ్పీహెచ్‌ఎస్‌లో చిన్నారులతో సీజనల్ వ్యాధులు,ప్లాస్టిక్ అవైర్‌నెస్, ,డ్రైడే, తడి చెత్తపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎస్ భాస్కర్‌రెడ్డి,జెడ్పీహెచ్‌ఎస్ హెడ్మాస్టర్ భిక్షం,డాక్టర్ బెస్సీ ,మున్సిపల్ మేనేజర్ ఆర్.అరుణకుమారి,మెప్మా సిబ్బంది,ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ ఎం.అరవింద్‌రెడ్డి ,వార్డు అధికారులు ,ఉపాద్యాయులు,అంగన్వాడీలు ,చిన్నారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు

...కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్

**నాంపల్లి,9ఆగష్టు,ప్రభాతవార్త:**



,,,మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సతీమణి,కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మి రాజగోపాల్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నాంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం సీనియర్ నాయకులు,కార్యకర్తలు ఆమె జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్‌రెడ్డి,జిల్లా నాయకులు ఎరెడ్ల రఘుపతి రెడ్డి, పూల వేంకటయ్య, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**మునుగోడు,9ఆగష్టు,ప్రభాతవార్త:**



స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సతీమణి,కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు మునుగోడు మండల క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో మునుగోడు మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,జిల్లా యువజన కాంగ్రెస్ అభ్యర్థి మేకల ప్రమోద్‌రెడ్డి,పాల్వాయి జితేందర్‌రెడ్డి,మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అభ్యర్థి అబనబోయిన రామ్ యాదవ్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నక్క వెంకన్న, బోయపర్తి ప్రసాద్, జల మణి, పాలకూరి మహేష్,మునుగోటి సాయి,మండల యువజన కాంగ్రెస్ అభ్యర్థి బెల్లి పూర్ణ యాదవ్, బొల్లా మహేష్ యాదవ్,మాదగోని రుషి గౌడ్,ముంత హేమంత్,దుబ్బ ప్రభాకర్,ఉప్పునూతల భాస్కరన,పగిళ్ల చింటు, సంపత్, వేణుగోపాల్, ముంత యాదగిరి, నయీం,తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడలో ప్రభుత్వ కళాశాలలు ఏర్పాటు చేయాలి




**మర్రిగూడ,9ఆగష్టు,ప్రభాతవార్త:** మర్రిగూడ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ,జూనియర్,ఐటిఐ కళాశాలలు ఏరానపటు చేయాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి బూడిద సురేష్ అన్నారు.సిపిఐ మండల కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా మర్రిగూడ పరిసర ప్రాంతాల విద్యార్థుల జీవితాల్లో మార్పులు జరగడం లేదని,చదువును కొనుక్కునే పరిస్థితి ఏర్పడిందని ఆవేధన వ్యక్తం చేశారు.కళాశాలల ఏర్పాటుపై ఏఎస్ఎఫ్ఐ,ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో అనేకమార్లు రాస్తారోకోలు,ధర్నాలు నిర్వహించినా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోలేదని,పై చదువులకోసం వివిధ ప్రాంతాలకు వెళ్లడానికి ఆర్థిక స్తోమత లేక అనేకమంది విద్యార్థులు చదువుకుదూరం అవుతున్నారని,ఇప్పటికైనా ప్రభుత్వం,స్థానిక అధికారులు స్పందించి కళాశాలలను ఏర్పాటు చేయాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కొనిరెడ్డి గిరి, ఏఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఇస్కిల్ల మహేందర్,ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శి సిరిపంగి శ్రీనివాస్,మండల నాయకులు పున్న సుభాష్ పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి లక్ష్మి జన్మదిన వేడుకలు

**మర్రిగూడ,9ఆగష్టు,ప్రభాతవార్త:** మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సతీమణి, కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణి చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్,ఎక్స్ జడ్పీడిసి మేతరి యాదయ్య, సంపతన కుమార్,మాజి సర్పంచులు నున్సావత్ బిచ్చు నాయక్, పాక నగేష్, మాజి ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య ఉప్పుఉనూతల ఈశ్వర్, ఇబ్రహీం, ముద్దం శ్రీనివాస్, చామకూరి అబ్బయ్య,వద్యా యాదగిరి,ఆకారపు శ్రీను,గొడ్డెటి వెంకటేష్,రమావత్ శ్రీను,కుక్కుడపు ముత్యాలు,ఉడుతల లవకుమార్,గ్యార వెంకటేష్, నందికొండ లింగారెడ్డి,జింకల కొండల్ ,పొనుగోటి శేఖర్,మండల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# సమాచారం తెలిస్తే పోలీసులకు తెలపండి

### మిషన్ పరివర్తనకు సహకరించండి - ఎస్సై

*నార్కట్‌పల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త*

చెడు వ్యసనాలకు యువత విద్యార్థులు దూరంగా ఉండి మంచి మార్గంలో నడవాలని నార్కట్‌పల్లి ఎస్సై క్రాంతి కుమార్ యువకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ), భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ల ఆధ్వర్యంలో గంజాయి డ్రగ్స్ నిర్మూలన మహిళల రక్షణ సోషల్ మీడియా ప్రభావం అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిధిగా ఆయన పాల్గొని మాట్లాడారు. నేటి ప్రస్తుత సమాజంలో యువత గంజాయి డ్రగ్స్ మహామ్మారి పట్టిపీడిస్తుందని, ఎక్కడైనా గ ంజాయి డ్రగ్స్ అమ్మినా, తసుకున్నా కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ గంజాయి డ్రగ్స్ నిర్మూలనలో భాగంగా విషన్ పరివర్తన అనే పేరుతో కార్యక్రమాన్ని రూపొందించారని తెలిపారు. మిషన్‌లో భాగంగా ఎక్కడైనా ప్రజాలకు మాదకద్రవ్యాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు అందించాలని అప్పుడే వారిపై ఉక్కుపాదం మోపగలమని అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహక సంస్థల సభ్యులు మేడబోయిన మమత, మల్లం మహేశ్‌లు



మాట్లాడుతూ సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా అమ్మాయిలు సోషల్ మీడియా పరిచయాలతో మోసపోయిన ఘటనలు అనేకం జరుగుతున్నాయని, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐల ఆధ్వర్యంలో యువత నను చేయడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ శాఖతో కలిసి అవగాహన సదస్సులు నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ నర్సిరెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, డివైఎఫ్ఐ నాయకులు ఆమన గంటి వేణు, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి రవీందర్, నాయకులు చెరుకు పెద్దులు, చింతపల్లి బయ్యన్న, దండు రవి, ఆమనగంటి ఐలయ్య, అరుణ్ , వివిధ పాఠశాలల ప్రిన్సిపల్స్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## బాదిత కుటుంబానికి ఆర్ధిక సహాయం అందజేత

*రామన్నపేట, ఆగస్టు9 ప్రభాతవార్త*



పట్టణానికి చెందిన సీనియర్ టైలర్ పిట్టల శ్రీనివాస్ అకాల మరణం చెందగా పట్టణ టైలర్ అసోసియేషన్ ఆద్వర్యంలో శుక్రవారం శ్రీనివాస్ కుటుంభసభ్యులకు 41,600రూపాయల ఆర్ధిక సహాయాన్ని అందించారు. ఈ సందర్బంగా అసోసియేషన్ అద్యక్షులు సంగిషెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ బాదిత కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదాసు నరసింహ, మహ్మద్ నజీర్, ఎం.డి అతీక్‌బాబా, వర్కాల మల్లేశం, ఏలూరి రవి, చెరుకు సాయికుమార్, సత్యనారాయణ, బిట్ల రమేష్, లవణం ఉపెందర్, నౌషిక్ పాల్గొన్నారు.

## సుంకెనపల్లికి ఆర్టీసి బస్సును పునరుద్దరించాలని వినతి

*చిట్యాల రూరల్, ఆగస్టు 09, ప్రభాతవార్త:*



మండలంలోని సుంకెనపల్లి గ్రామానికి ఆర్టీసి బస్సు సౌకర్యాన్ని పునరుద్దరించాలని కోరుతూ నార్కట్‌పల్లి డిపో టిఐ 3 ఎంవి చారికి శుక్రవారం ఆ గ్రామస్తులు గత నాలుగు రోజులుగా సంతకాల సేకరణ చేపట్టి అందుకు సంబంధించిన దస్త్రాలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లడుతూ ఉదయం రామన్నపేట మండలంలోని కక్కిరేణి నుంచి రామన్నపేట, సిరిపురం, వెల్లంకి, సుంకెనపల్లి మీదుగా చౌటుప్పల్ వెళ్ళి మునుగోడు మండలం గుజ్జకు బస్సు చేరుకునేదని వారు తెలిపారు. సాయంత్రం చౌటుప్పల్ నుంచి సుంకెనపల్లి మీదుగా వెల్లంకి, సిరిపురం, రామన్నపేట మీదుగా కక్కిరేణి చేరుకొని రాత్రి అక్కడే హాల్ట్ చేసేదని వివరించారు. జాతీయ రహదారి విస్తరణ చేపట్టాక బస్సును నిలిపివేశారు. ఆ తరువాత ఇప్పటి వరకు బస్సును పునరుద్దరించక పోవడంతో తమ గ్రామం నుండి ఇతర ప్రాంతాలకు వెళ్ళేందుకు విద్యార్థులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రజల సౌకర్యార్థం ఆర్టీసి అధికారులు బస్సును పునరుద్దరించాలని కోరారు. వినతిపత్రాన్ని అందజేసిన వారిలో బాతరాజు రవీందర్, యాకారి నరేందర్, గుడ్డేటి శ్రీశైలం, భీమిడి మహేందర్ రెడ్డి, చెన్నోజు సాయికిరణ్‌చారి, గడ్డమీది శంకరయ్య, పోలేపల్లి శేఖర్, భాషమల్ల విష్ణు, మస్కు నర్సింహా, మస్కు రాకేష్, యాకారి శశాంక్‌తో పాటు పలువురు ఉన్నారు.

## శిక్షణాతరగతులను జయప్రదం చేయండి

*రామన్నపేట, ఆగస్టు9 ప్రభాతవార్త*



ఈ నెల భువనగిరిలో జరిగే విద్యావైజ్ఞానిక శిక్షణాతరగతులను జయ ప్రదం చేయాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి మీర్ ఖాజాఅలీ పిలుపునిచ్చారు. ప్రదర్శనకు సంబందించిన కరపత్రాన్ని శుక్రవారం మండలంలోని ఇంద్రపాలనగరంలో ఆవాజ్ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. మైనార్టీలలో పెరుగుతున్న పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, వెనుకబాటుతనం లాంటి సమస్యలతో కొట్టుమిట్టాడు తుందన్నారు. లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ చట్టహక్కుల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న ఆవాజ్ కమిటీ ఆద్వర్యంలో ఈ వైజ్ఞానిక శిక్షణా తరగతులు జరుగునున్నట్లు ఈ తరగతులకు అదిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.డి జానిఖాన్, ఎం.డి ఖాదర్, ఎం.డి నసీర్, వాజీద్ అలీ, ఎం.ఏ హాలీం, మీర్ మహ్మద్అలీ, సద్దాంహుస్సేన్, ఎం.ఏ ముబీన్, ఎం.డి నయూమ్, ఎం.ఏ సాజీద్, ఎస్.డి ఖలీల్, ఎస్కె బషీర్, ఎస్కె చాంద్ పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం నిరంతరం కొనసాగాలి

### ఎంపిడివో ఎస్‌పి. జయలక్ష్మి

**చిట్యాల రూరల్, ఆగస్టు 09, ప్రభాతవార్త:** పచ్చదనం పెంచే ఉద్దేశంతో ప్రభుత్వం తీసుకువచ్చిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం నిరంతరం కొనసాగాలని చిట్యాల ఎంపిడివో ఎస్పి జయలక్ష్మి అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం - కార్యక్రమం ముగింపు సందర్భంగా శుక్రవారం చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛదనంతో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండవచ్చని జీవనశైలిలో స్వచ్ఛదనం ఒక భాగమేనని అందరూ దీన్ని పాటించినట్లయితే ఆరోగ్యంగా జీవించవచ్చన్నారు. పచ్చదనానికి ప్రతి ఒక్కరూ ప్రాధాన్యతనిచ్చి మొక్కలను నాటాలని భావితరాలకు వన సంపదనందించాలని పేర్కొన్నారు. మొక్కలు నాటితే భావితరాలకు అహ్లాదకర వాతావరణం ఉంటుందన్నారు. కాలుష్య రహిత సమాజం ఏర్పడుతుందన్నారు. పండ్లు, పూలు,



ఔషదగుణాలున్న మొక్కలను నాటినట్లయితే అందరికి ఉపయోగకరంగా ఉండటమేకాకుండా ప్రయోజనాలుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్. మాధవి, పంచాయతీ కార్యదర్శి సిదినద వీరసోమయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మర్రి రమేష్, కారోబార్ బెలిజ అరుణ్ కుమార్, గ్రామస్తులు కోనేటి యాదగిరి, పల్లపు బుద్దుడు, అంగన్వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బుద్ధదేవ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి


*నార్కట్‌పల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త*

పశ్చిమబెంగాల్ మాజి ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు పిలుపునిచ్చారు. అనారోగ్యంతో చికిత్స పొందుతూ కోల్‌కత్తాలో మృతి చెందిన ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని శుక్రవారం స్థానిక బస్టాండ్ ఆవరణలో ఆ పార్టీ మండ లకమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బుద్ధదేవ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి జోహార్లు పలికారు. రెండు పర్యాయాలు పొలిట్ బ్యూరో సభ్యులుగా ప్రజలకు ఎంతో సేవల చేశారని, ప్రజా సమస్యలపై దృష్టి సారించి వారికి తాను ఉన్నాననే నమ్మకం కల్పించారని అన్నారు. ముఖ్యమంత్రి అయినా కూడా ఒక చిన్న అపార్ట్‌మెంటులో ఉన్న ఆయన ఎంతో సాదా సీదా జీవితాన్ని గడిపారని ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శం కావాలని అన్నారు. కార్యక్రమంలో మండల కమిటి సభ్యులు కొప్పు శ్రవణ్, దండు రవి, ఆమనగంటి ఐలయ్య, మల్ల మహేశ్, ఆకారపు నరేష్, ఆమనగంటి వేణు తదితరులు పాల్గొని జోహార్లు పలికారు.



## హరిద్రా గౌరిదేవి అలంకరణలో శాంభవి దేవి అమ్మవారు

**చిట్యాల రూరల్, ఆగస్టు 09, ప్రభాతవార్త:** చిట్యాల మండలం నేరడ గ్రామంలోని ఆలయంలో కొలువైన శ్రీ మహమ్మాయి శాంభవి దేవి అమ్మవారు శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా శ్రీహరిద్రా గౌరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారిని శ్రీహరిద్రా గౌరీదేవిగా ప్రత్యేకంగా అలంకరించి పూజలను నిర్వహించారు. తెల్లవారుజామునే ఆలయానికి భక్తులు ఆలయానికి చేరుకొని హరిద్రా గౌరీదేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# బకాయి పడ్డ బిల్లులు

**మొదటి పేజి తరువాయి :**

పరిమితమయ్యాయి. గ్రామీణ ప్రాంతాల్లో చాలా చోట్ల మరుగుదొడ్లు నిర్మించుకోలేదు. బహిరంగ ప్రదేశాలకు బహిర్భూమికి వెళ్తున్న సంఘటనలు కనిపిస్తున్నాయి. ప్రధానంగా ఈ దృశ్యాలు గ్రామీణ ప్రాంతాల్లో కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. కొందరు నిర్మించుకున్న మరుగుదొడ్లకు బిల్లులు రాకపోగా మరికొందరు బిల్లులు పక్కదారి పట్టించినట్లు సమాచారం. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్వచ్ఛభారత్ పథకంలో భాగంగా నిర్మించారు. ఒక్కొక్క మరుగుదొడ్డికి రూ.12వేలు చెల్లించేలా నిర్ణయించారు. ముందుగా రూ.6వేలు, పూర్తి అయిననంతరం మరో రూ.6వేలు చెల్లించేందుకు నిర్ణయించారు. నిర్మించుకున్న మరుగుదొడ్లకు బిల్లు రాకపోవడంతో తీవ్రంగా నష్టపోయారు. ప్రస్తుతం గ్రామాల్లో సదర్ మరుగుదొడ్లు దర్శనమియని పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పద్ధతి స్వచ్ఛభారత్ పథకంలో అమలు చేయగా పూర్తిస్థాయిలో అమలు జరగక నష్టపోయారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మరుగుదొడ్ల నిర్మానానికి గుంతలు తీసినందుకుగాను రూ.3వేలు, మిగిలిన రూ.9వేలు గ్రామపంచాయతీ కార్య దర్శుల ఖాతాల్లో జమ చేశారు. ప్రస్తుతం మరుగుదొడ్లను నిర్మించుకున్న లబ్ధి దారుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 62,157 మరుగుదొడ్లు మంజూరు కాగా 61,982 మరుగుదొడ్లు నిర్మించారు. 1,241 మరుగు దొడ్ల బిల్లులు మంజూరు కాలేదు. ఏళ్ల తరబడి బిల్లుల కోసం ఎదురుచూస్తున్నారు. నల్గొండ జిల్లాలో 1,15,673 మరుగుదొడ్లు మంజూరు కాగా పూర్తి చేశారు. కానీ 2,429 మరుగుదొడ్ల బిల్లులు నేటికీ మంజూరు కాలేదు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 51,654 మరుగుదొడ్లు మంజూరు కాగా 51,132 మరుగుదొడ్లు నిర్మాణం పూర్తి చేశారు. 976 మరుగుదొడ్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఎంతోకాలంగా లబ్ధిదారులు బిల్లుల కోసం ఎదురుచూస్తున్నారు. పలు మండలాల్లో మరుగుదొడ్లు నిర్మించకుండానే బిల్లులు డ్రా చేసినట్లు తెలుస్తుంది. ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. కొందరు అప్పులు చేసి మరుగుదొడ్లు నిర్మించుకోగా బిల్లు రాకపోవడంతో ఇబ్బం దులకు గురవుతున్నారు. మరుగుదొడ్ల నిర్మాణం విషయమై కొత్తగా అది .కారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పలువురు విన్నవించగా స్పందించిన ప్రభుత్వము సర్వేకు ఆదేశించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధి కారులు ఇంటింటికి తిరిగి సర్వే చేస్తున్నారు. ఎన్ని మరుగుదొడ్లు మంజూ రయ్యాయి ఎన్ని నిర్మాణంలో ఉన్నాయి, పూర్తయినవి ఎన్ని లెక్కలు తీస్తున్నారు. దీంతో అసలు విషయాలు బయటికి వస్తున్నాయి. పలు గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించలేదని విషయం తెలుస్తుంది. దీంతో మరుగుదొడ్లు నిర్మించుకున్న వారు ఇబ్బందులు పడుతున్నారు. మరుగుదొడ్లు నిర్మించ కుండా బిల్లులు తీసుకున్న విషయాలను విచారణ చేస్తూ చర్యలు తీసుకు నేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఈ మధ్యకాలంలో కొంత మొత్తంలో ప్రభుత్వము మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి బిల్లులు చెల్లించేందుకు నిధులు మంజూరు చేసింది. పూర్తిస్థాయిలో విచారణ జరిపి బిల్లులను చెల్లించేందుకు అధికారులు కార్యాచరణ రూపొందిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో మరుగుదొడ్ల నిర్మాణం విషయంలో కూడా బిల్లుల చెల్లింపులో నిర్లక్ష్యం వహించకుండా చర్యలు తీసుకుంటే లబ్ధిదారులు నష్టపోకుండా ఉంటారని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# స్వచ్ఛధనం-పచ్చదనంను సామాజిక బాధ్యతతో చేపట్టాలి

**-మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్**

*మిర్యాలగూడ, అగస్టు 9 ప్రభాతవార్త*

పచ్చదనం, పారిశుద్ధ్య నిర్వహణ పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా చేపట్టిన స్వచ్ఛధనం- పచ్చదనం కార్యక్రమాన్ని ప్రజాభాగస్వామ్యంతో సామాజిక బాధ్యతగా నిరంతరం ప్రక్రియ చేపట్టాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. స్వచ్ఛతనం పచ్చదనంకార్యక్రమంలో భాగంగా శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని వెంకటాద్రిపాలెంలో పర్యటించి పాఠ శాలలో మొక్కలు నాటడంతో పాటుసామూహిక ఇంకుడు గుంతలను త్రవ్వ డం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను స్వచ్ఛందంగా చేపట్టి, సీజనల్ వ్యాధులు ప్రబల కుండా విధిగా మరుగుదొడ్లను వినియోగించుకోవాలన్నారు. బహిరంగ మల, మూత్ర విసర్జనను నిషేదించి, ప్లాస్టిక్ వినియోగంపై ప్రజల్లో అవ గాహన కల్పించాలన్నారు. భూగర్భ జలాల పరిరక్షణకు వ్యక్తిగత సామూ హిక ఇంకుడు గుంతలను తీసుకోవాలన్నారు.అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. అనంతరం అంగన్‌వాడీ పాఠశాలలో చిన్నారులు



ఎమ్మెల్యే బిఎల్అర్‌కు పుష్పగుచ్చాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శంకర్‌రావు, మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత, ఎంపిడిఓ శేషగిరిశర్మ, ఎంపిఓ రమేష్, డాక్టర్ మోహిజ్, ఎపిఓ కళావతి, ఎపిఎం కృష్ణమూర్తి, సూపర్‌వైజర్ సుశీల, ఉపాధి హామీ సిబ్బంది, పంచా యతీ కార్యదర్శి రవీందర్‌రెడ్డి, అంగన్ వాడీ టీచర్లు కవిత, యశోద, అశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యంతో పాటు తల్లుల ఆరోగ్యం కూడా ముఖ్యమే

**: జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జడంగే**

*బీబీనగర్, ఆగస్టు 9 ప్రభాతవార్త*

పిల్లల ఆరోగ్యంతో పాటు తల్లుల ఆరోగ్యం కూడా ముఖ్యమేనని జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జడంగే అన్నారు. శుక్రవారం బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో జరిగిన సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఒక చిన్నారికి అన్నప్రాసన చేయించారు. అంగన్‌వాడి కేంద్రానికి హాజరైన బాలింతలతో ఆయన మాట్లడుతూ గర్భిణీలు, బాలింతలల్లో పోషకహార లోప నివారణ, రక్తహీనత నివారణ, సాధారణ ప్రసవాల పెంపుదల లక్ష్యాలతో ముందుకు సాగాలన్నారు. గర్భణీలు, బాలింతలు అంగన్‌వాడి కేంద్రానికి వచ్చి ఒక పూట సంపూర్ణ భోజనాన్ని తినాలని కోరారు. అంగన్‌వాడి కేంద్రాలల్లో పిల్లల బరువు, ఎత్తు తీపిస్తూ, పిల్లల ఎదుగుదలను గమనించారు. అంగన్‌వాడి టీచర్ సలహాలు పాటించాలని, ఇంటి దగ్గర కూడా శ్రద్ధ తీసుకోవాలన్నారు. పిల్లాలను అంగన్‌వాడి ప్రీ ప్రైమరీ స్కూల్‌కు పంపిస్తూ పిల్లల మానసిక, శారీరక దృఢత్వానికి తోడ్పడాలని కోరారు. పిల్లలతో పాటు తల్లి ఆరోగ్యం కూడా చాలా ముఖ్యమని, తల్లి ఆరోగ్యంగా ఉంటేనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. శిశువు యొక్క తొలి వెయ్యి



రోజుల పైన గర్భిణీ స్త్రీలు, వారి కుటుంబ సభ్యులు దృష్టి సారించాలని, ఆ సమ యంలో బిడ్డ శారీరక, మానసిక ఎదుగుదల వేగంగా జరుగు తుంద న్నారు. మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, అంగన్‌వాడి టీచర్లు, ఆశాల సలహాలు పాటించాలన్నారు. అలాగే వర్షాకాంలో జాగ్రత్తగా ఉండాలని, సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, శుభ్రమైన మంచి నీరు తాగాలని, జ్వరాలను నిర్లక్ష్యం చేయకుండా వైద్యం చేయించు కోవాల న్నారు. ఈ సదంర్భంగా సిడిపిఓలు, అంగన్‌వాడి సూపర్‌వైజర్లకు పలు ఆదేశాలు జారీ చేశారు. అంగన్‌వాడి కేంద్రాల్లో శుక్రవారం సభలు తప్పని సరిగా నిర్వహించాలని, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టి సంక్షేమ కార్యక్రమాలకు తోడ్పడాలని సూచించారు. ఈ సంద ర్భంగా అంగన్‌వాడి కేంద్రంలో మొక్కలను నాటారు. ఈ కార్య క్రమంలో జిల్లా మహిళా శాశు సంక్షేమ శాఖ అధికారిణి కె.కృష్ణవేణి, ఎంపిడిఓ శ్రీనివాస్, సిడిపిఓ శైలజ, సూపర్‌వైజర్ కరుణ, గ్రామ పంచాయి కార్యదరి ్శ, అంగన్‌వాడి టీచర్లు, ఆశాలు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

# గుడిసె దగ్ధమైన కుటుంబానికి బీజేపీ నాయకుల సాయం

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండల కేంద్రంలోని జంగాల కాలనీకి చెందిన చింతల ఐలయ్య నివాసం ఉంటున్న గుడిసె షార్ట్ సర్క్యూట్ అయ్యి పూర్తిగా దగ్గర కాగా బుధవారం బీజేపీ 100వ బూత్ అధ్యక్షుడు చిగుళ్ల బిరయ్య, బీజేపీ మాజీ వార్డు సభ్యులు కోయ మధు రూ.3వేలు, నెలకు సరిపడా వంటా



సామాగ్రి, దుస్తులు అంద జేశారు. ఈ కార్య క్రమంలో చిగుళ్ల బిరయ్య, చింతల కృష్ణ, గొల్లన సురేష్, గుర్రం శ్రవణ్, మేకల మల్లయ్య, సిరిపంగ కుమా రులు పాల్గొన్నారు.

# ఉచిత అరోగ్య వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే

*మిర్యాలగూడ, అగస్టు 9 ప్రభాతవార్త*



ఉచిత అరోగ్య వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసు కోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం సామ్యగానితండాలో స్వర్గీయ వాంకు డోతు సేవా జ్ఞాపకార్థం వారి కుమారులు, కాంగ్రెస్ యువ నాయ కులు వాంకుడోతు సురేష్,వాంకుడోతు వెంకన్నల అధ్వర్యంలో నిర్వ హించగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించగా ఎమ్మెల్యే బిఎల్అర్ డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్‌తో కలిసిప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛందంగా వైద్య శిబిరాలను నిర్వహించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. అనంతరం తండా ప్రజలకు వైద్యులు బిపి, షుగర్, దగ్గు, జ్వరం, ఒళ్లు నొప్పుల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచి తంగా మందులను పంపిణీ చేశారు. సుమారు300మందికి ఉచిత వైద్య పరీ క్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేం దర్‌రెడ్డి, డాక్టర్లు అశ్వినికుమార్, సుధీర్‌కుమార్, కృష్ణ, శ్రీరాములు, భాస్కర్, మాజీ ఎంపిటిసి బాలునాయక్, కృష్ణనాయక్ పాల్గొన్నారు.

# విన్నర్స్ వరల్డ్ టైక్వాండో ఫిట్నెస్ అకాడమీ ప్రారంభం

**ప్రారంభించిన జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి మక్బూల్ అహ్మద్**

*నల్లగొండ అర్బన్, ప్రభాతవార్త :*



విన్నర్స్ వరల్డ్ టైక్వాండో మిక్స్డ్ మార్షల్ ఆర్ట్స్ ఫిట్నెస్ అకాడమీ, జిమ్ సెంటర్‌ను జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి మక్బూల్ అహ్మద్ శుక్రవారం నల్గొండ పట్టణంలోని పాత విద్యాగ్రామర్ స్కూల్లో ప్రారం భించారు. ఈ సందర్భంగా యన మాట్లాడుతూ నల్లగొండపట్టణంలో టైక్వాండో శిక్షణ కేంద్రాన్ని జిమ్‌ను ఏర్పాటు చేయడం చాలా హర్షనీయమని అన్నారు. పట్టణంలోని నడిబొడ్డున ఈ సెంటర్ ఉండడం ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. పురుషులకు మహిళలకు కూడా జిమ్ వేరు వేరుగా ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని అన్నిరు. పిల్లలకు తమ తల్లిదండ్రులు పాఠశాల స్థాయి నుండి టైక్వాండో నేర్పిస్తే ఫిట్నెస్‌గా ఉంటారని అనానరు. భవిష్యత్తులో కూడా మంచిగా ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం జిల్లా క్రీడల అభివృద్ధి అధికారిని జిమ్ సెంటర్ యాజమాన్యం సన్మానించింది. ఈ కార్యక్రమంలో చీఫ్ కోచ్ ఎండి యూనస్ కమల్, కార్యదర్శి ప్రవీణ్ కుమార్, టైక్వాండో ఎస్ఐఎస్ కోచ్ అంబటి ప్రణీత్, జీబ్ ఎండి నజీర్, మాజీ కౌన్సిలర్ అహ్మద్ కలీం సీనియర్ క్రీడాకారులు అనురా అంజుమ్, ఎస్కె ఫిరోజ్ పాల్గొన్నారు.

# నాణ్యమైన భోజనాన్ని పెట్టాలి

**: డిఎస్పి శివరాంరెడ్డి**

*నల్లగొండ అర్బన్, ఆగస్టు 09, ప్రభాతవార్త :*



ప్రజలకు మంచి రుచికరమైన నాణ్యమైన భోజనాన్ని పెట్టాలని నల్లగొండ డిఎస్పీ శివరాంరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణం లోని రామ గిరిలో చంద్ర మెస్ సమీ పంగా నూతనంగా ఏర్పాటు చేసిన సాంప్రదాయ భోజనం హోటల్ ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ హోటలుకు వచ్చే ప్రజలకు రుచిరకరమైన ఆహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సాంప్రదాయ భోజనం మేనేజర్ బొంత రమేష్, అనిత, టిడిపి పట్టణ అధ్యక్షుడు గుండు వెంకటేశ్వర్లు, అరుణ, నాగరాజు, జానీ, సత్యం, వెంకన్న, బిక్షం, రమణ తదితరులు పాల్గొన్నారు.

# వృక్షో రక్షతి రక్షిత:

## ..స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంతలో పాల్గొన్న ఎమ్మెల్యే మందుల సామేల్

*నూతనకల్,9ఆగష్టు,ప్రభాతవార్త:*

వృక్షో రక్షతి రక్షిత: వృక్షాలను నాటి సంరక్షించినట్లయితే అవి మనలను రక్షిస్తాయని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి నీరు పోశారు.అనంతరం మాట్లాడుతూ మానవ మనుగడకు మొక్కలు జీవనాధారం అని అలాంటి మొక్క లను నాటి సంరక్షించి కాపాడాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, వాటిని రక్షించినట్లయితే అవి మనలను రక్షిస్తాయని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని జిల్లా వైద్యాధికారితో చరవాణి ద్వారా మాట్లాడారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన సేవలను అందించాలని సిబ్బందికి సూచించారు.అనంతరం మండల తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి,తుంగతుర్తి మార్కెట్ కమిటి చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్‌రెడ్డి, మండల స్పెషల్ అధికారి బాలు,తహసీల్దార్ శ్రీనివాసరావు,ఎంపిడివో సునీత,వైద్యాధికారి అశ్రితరెడ్డి, సిహెచ్‌వో చరణ్ నాయక్,జిల్లా ప్రధాన



కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు తోనుకూరి సైదులు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, నాయకులు మెంచు చక్రయ్య, కందాల దామోదర్‌రెడ్డి,బురెడ్డి సంజీవరెడ్డి,పన్నాల రమా మల్లారెడ్డి, బండపల్లల సాగర్,జటంగి గణేష్‌యాదవ్,సజ్జన్ నాయక్, విద్యాసాగర్‌రావు, బంటు క్రాంతి,ఇరుగు కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

# డిండి ఎత్తిపోతల పథకం రాష్ట్ర ప్రభుత్వం డీపీఆర్ ఆమోదించి పనులు పూర్తిచేయాలి

## మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

*నల్గొండ అర్బన్, ఆగష్టు 09, ప్రభాతవార్త:*

డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ ఆమోదించకుండా కావాలనే గత ప్రభుత్వం 8 సంవత్సరాలుగా ప్రాజెక్టును పెండింగ్లో పెట్టిందని, కాంగ్రెస్ ప్రభు త్వం మైన ప్రత్యేక శ్రద్ధ చూపి డీపీ ఆర్ ను ఆమోదించి,యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టును పూర్తి చేయాలి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం కేంద్రంలోని పెద్ద గడియారం చౌరస్తాలో డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను వెంటనే ఆమోదింప చేయాలని, కావలసిన నిధులను కేటాయించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సుకు సిపిఎం జిల్లాకార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అధ్యక్షత వహిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2015లో పథకం ప్రారంభమైతే నీటి వరకు కనీసం డిపిఆర్ ఆమోదించలేదరని, పర్యావరణ అనుమతులు కూడా తీసుకోలేదని ఆరోపించారు. 27 కిలోమీటర్ల టన్నెల్‌తోవాల్సి ఉన్న ఆ విసంలో కూడా ఎటువంటి ప్రతిపాదన సాంక్షన్ కాలేదు అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంమైన సమస్య పరిష్కరించేందుకు ముందుకు రావాలని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రిజర్వాయర్ను మొదటి నుండి చివరి వరకు పరిశీలించినట్లు తెలిపారు. ఇప్పటికే సిఎం రేవంత్‌రెడ్డి, జిల్లాలోని ఇద్దరు మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, కోటిరెడ్డి వెంకటరెడ్డి,



మాజీ మంత్రి జానా రెడ్డి దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లినట్లు పేర్కొన్నారు. వారంతా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ప్రాజెక్టును పూర్తయ్యేవరకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాలుగు నుండి 500 గ్రామాలకు గ్రాగునీరు 3.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టు ఇది జిల్లా కు ప్రాణం అన్నారు. ఇది 4 నియోజకవర్గాల రైతాంగానికి ఉపయోగపడేదని ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన ఊరుకునే ప్రసక్తి లేదని, పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేస్తామని ప్రజందరని కలుపుకొని పోయి పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సద సుసకు రిటైర్డ్ ఇంజనీర్ ఇంద్రసేనారెడ్డి, బొంతల చంద్రారెడ్డి, నారి ఐలయ్య, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, సయ్యద్ హాశం, సిహెచ్. లక్ష్మినారాయణ, దోనూరి నర్సిరెడ్డి, దొడ్డ యాదీరెడ్డి, మహ్మద్‌సలీం, కంబాలపల్లి ఆనంద్, నల్లా వెంకటయ్య, నాంపల్లి చంద్రమౌళి, కర్నాటి మల్లేశం, చాపల మారయ్య, అవిశెట్టి శంకరయ్య, జిట్ట నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ కాలనీ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత లోపిస్తే చర్యలు

## మొదటి పేజి తరువాయి :

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 9 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణ పరిధిలో ఫణిగిరి గట్టు వద్ద నిర్మిస్తున్న 2,160 మోడల్ కాలనీ సింగిల్ బెడ్‌రూం నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ అడ్మి నిస్ట్రేషన్ కమీషనర్ అండ్ డైరెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ మున్సిపాల్టీ పరిధిలో ఫణిగిరి రామస్వామి గట్టు వద్ద నిర్మిస్తున్న మోడల్ కాల నీ, సింగిల్ బెడ్‌రూం ఆధునీకీకరణ పనులను ఆయన పరిశీలించి మాట్లాడుతూ నిర్మాణ పనులు వేగవంతం చేసేందుకు 1000 మందికిపైగా మేస్త్రీలు, కూలీలతో పనుల వేగం పెంచాలని నవంబర్ చివరినాటికి పనులు పూర్తయ్యేలా చూడాలని కాంట్రాక్టర్, హౌసింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. ఇండ్ల అభివృద్ధి విషయ ంలో దెబ్బతిన్న ఇటుకల స్థానంలో కొత్తవాటిని పెట్టి గోడలను నాణ్యతతో ఉండేలా చర్యలు, స్లాబులు వేయని ఇండ్లకు వెంటనే స్లాబులు వేసేందుకు అవసరమైన మెటీరియల్స్, కూలీలను ఏరా ్పటు చేసుకోవాలని అన్నారు. ఇండ్ల నిర్మాణంలో నాణ్యమైన ఇసుక, సిమెంట్, ఇనుము వాడాలని తెలిపారు. ఇండ్ల సమీపంలో వాట ర్ సంప్‌లు, త్రాగునీరు, విద్యుత్ సరఫరా, బస్తీ దవాఖానా, పాఠశాలవంటి మౌలిక సదుపాయాలు త్వరగా ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్, హౌసి ంగ్ ఎస్ఈ ప్రతి శుక్రవారం ఈ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిపై సమీక్ష సమావేశం ఇండ్లు పూర్తయ్యేంత వరకు చేయాలని, అలాగే హౌసింగ్ కార్యాలయాన్ని ఇక్కడే ఏర్పాటు చేసుకో



వాలన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ మోడల్ కాలనీ ఇండ్ల నిర్మాణం 135 బ్లాక్‌లలో 2,160 సింగిల్ బెడ్‌రూంఇండ్ల నిర్మాణం కోసం ప్రారంభించగా ప్రస్తుతం 560 ఇండ్లు పూర్తిచేయడం జరిగిందని, మిగిలిన ఇండ్లు వివిధ దశల్లో పనులు జరుగుతున్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇండ్ల నిర్మాణం కోసం ఎలక్ట్రిసిటీ, మున్సిపల్, హౌసింగ్, ఆర్‌డబ్ల్యుఎస్ మొదలైన అధికారులు సమన్వయంతో పని చేసుకుంటూ సిసిరోడ్డు మధ్యలో విద్యుత్ స్థంబాలు రాకుండా అలా ఉన్న స్థంభాలను మార్చాలని కోరారు. ఈ సమావేశంలో హౌసింగ్ ఎస్ఈ వెంకట దాస్‌రెడ్డి, ఆర్డీవో శ్రీనివాస్,హౌసింగ్ డీఈ విజయ్‌సింగ్, మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ సంపత్‌రెడ్డి, కమీషనర్ శ్రీనివా సరెడ్డి, కాంట్రాక్టర్ విజయ్, ఇతర అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, ఆగష్టు 9 ప్రభాతవార్త*

యూత్ కాంగ్రెస్ 64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం స్థానిక రాజీవ్ స్మారక భవన్ ముందు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదగోని శేఖర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెష అభ్యర్థి మేకల ప్రమోద్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసి



గ్రామ గ్రామానికి కాంగ్రెస్ సంక్షేమ పథకాలను తీసుకెళ్లిలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవకర్గ అధ్యక్షులు పెద్దగోని రమేష్‌గౌడ్, రాము, గౌస్‌ఖాన్, రాచకొండ భార్గవ్, ధర్మేందర్, రాఘవేంద్ర, మురళి, శ్రీనివాస్, వెంకటేశం, రాజు, మహేందర్, వెంకటేశం, లింగస్వామి తదితరులున్నారు.

# శ్రావణమాసం ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

*చిట్యాల, ఆగష్టు 09, ప్రభాతవార్త:*



స్థానిక కనకదుర్గ దేవాలయంలో శ్రావణమాసంలో జరిగే ఉత్సవాలలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్‌లు ఆహ్వానం పలికి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం గోమాత సేవలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధికారి అంబటి నాగిరెడ్డి, పూజారి దౌలతాబాద్ వాసుదేవశర్మ, పాలక మండల సభ్యులు గంజి వెంకటేశ్వర్లు, బుద్ద విమల కృష్ణమూర్తి, వరకంతం నర్సిరెడ్డి, రుద్రారపు లింగయ్య, జిట్ట సాయిలు, వనమా నిఖిల్, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, రెముడాల లింగ, పాటి మాధవరెడ్డి, నర్రా మోహన్‌రెడ్డి, ఎద్దులపురి కృష్ణ, బోడ స్వామి, పందిరి రమేష్, మేడిశెట్టి ఉమాశంకర్, ఏర్పుల పరమేష్ తదితరులు ఉన్నారు.

# రెయిన్స్ ఇండస్ట్రీయస్ ప్రియా సిమెంట్‌కు దక్కిన జాతీయ స్థాయి 5 స్టార్ రేటింగ్ అవార్డ్

*మేళ్లచెరువు ఆగష్టు 9 ప్రభాతవార్త*



మండలం లోని రామాపురం గ్రామపంచాయితీ పరిధిలో గల రెయిన్స ఇండస్ట్రీయస్ ప్రియా సిమెంట్ పరి శ్రమలో శుక్రవారం జరిగిన సమావేశంలో పరిశ్రమ అధికారులు జివికె. ప్రసాద్, ఆదినారాయణ స్వామిలు మాట్లాడుతూ ఢిల్లీలో జరిగిన ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ అవార్డుల ప్రదానోత్సవంలో ప్రియా సిమెంట్‌కు జాతీయ స్థాయి 5 స్టార్ రేటింగ్ అవార్డ్ లభించడం చాలా సంతోషమని అన్నారు. కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి, సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే చేతుల మీదుగా పరిశ్రమ గనుల జనరల్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి ఇట్టి అవార్డ్‌ను అందుకున్నారని అన్నారు. కేంద్ర మం త్రులకు, కేంద్ర అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యో గులకు, కార్మికులకు అభినందనలు తెలిపి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమాలలో పరిశ్రమ అధికారులు సీతారాంరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వ రరావు, అంజయ్య, చంద్రశేఖరరెడ్డి, డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ నాగేశ్వ రమ్మ, డాక్టర సతీష్, డాక్టర్ చక్రవర్తి, జి.సతీష్, రాంబాబు, విజయారెడ్డితో పాటు పరిశ్రమ అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు కార్మికులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## -జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

*భువనగిరి ప్రభాతవార్త:*

స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు. వచ్చే ఆగస్టు 15న భువనగిరి ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో నిర్వహించబోయే భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై శుక్రవారం ఆయన జిల్లా అధికారులతో సమావేశమై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, కలెక్టరేటు పరి పాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్, పోలీసు, జిల్లా అధి కారులు తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### కోదాటి అనిల్

*మిర్యాలగూడ, ఆగష్టు 9 ప్రభాతవార్త*

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని మిర్యాలగూడ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అభ్యర్థి కోదాటి అనిల్ అన్నారు.భారత యువజన కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పట్టణంలోని బాపూజీనగర్ నుండి రాజీవ్ భవన్ వరకు ద్విచక్రవాహనాలర్యాలి నిర్వహించి అనంతరం కేక్‌కట్ చేశారు. శుక్రవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)ను ఆదర్శంగా తీసుకొని స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగాపట్టణంలోని 7వ వార్డు కౌన్సిలర్ కొమ్మన నాగలక్ష్మి, వార్డు ఇంచార్జి పాతూరి ప్రసాద్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అభ్యర్థి జాప్తి అమర్‌బాబు, మండల



కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు నరేందర్, మాతంగి సంజీవ్, బూడిద సైదులు, అమీర్‌అలీ, జమీల్, నాగరాజు, నాగునాయక్, సంపత్, రమేష్, పరుశురామ్, మధు, సతీష్, సైదా,దయాకర్ తదితరులు పాల్గొన్నారు.




## జూనియర్ కళాశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి భాను వినోద్‌కుమార్

*నేరేడుచర్ల ఆగష్టు 9 ప్రభాతవార్త*

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి భాను వినోద్‌కుమార్ కోరారు. ఆయన శుక్రవారంనేరేడుచర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ పేద, మధ్య తరగతి విద్యార్థులకు ప్రభుత్వ సంస్థల్లో విద్య అందని ద్రాక్ష గా మారింది. స్థానిక జూనియర్ కళాశాలలో 200 మంది విద్యార్థులు చదువుతున్నప్పటికీ కూడా విద్యార్థులకు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వంపూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. తరగతి గదుల్లో ఫ్యాన్లు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, కనీసం తాగునీరు కూడా లేని పరిస్థితి ఉందన్నారు. బాలురకు మరుగుదొడ్లు, టాయిలెట్లు లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దూరప్రాంతాలు, గ్రామాల నుండి అనేక మంది విద్యార్థులు రోజుబస్‌లో కళాశాలకు వస్తున్నందున అన్ని గ్రామాలకు బస్




సౌకర్య ం కల్పించి సమయానుకూలంగా బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. జిల్లా అధికారులు స్పందించి సమస ్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు అభి, నేరేడుచర్ల టౌన్ కమిటీ సభ్యుడు సాయివరుణ్, వినయ్, గోపి, స్వాతి తది తరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

### షీటీమ్ ఎస్ఐ కోటేష్

*మిర్యాలగూడ, ఆగష్టు 9 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెంలోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం మిర్యాలగూడ షీటీమ్ ఎస్ఐరువ్వ కోటేష్, ఎఎస్ఐ షరీఫ్‌ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవిద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాలు చిన్న పిల్లల ద్వారానే ఎక్కువగా జరుగుతు న్నాయని,పరిచయం లేని వ్యక్తులు తినుబండారాలు ఇస్తే తిరస్కరించా లన్నారు. తెలియని వ్యక్తుల వాహనాలపై ఎక్కకూడదని, ఎవరైనామిమ్మల్ని ఇబ్బంది పెడితే 100 నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు గుడిపాటి కోటయ్యయాదవ్, జగదీశ్వర్‌రెడ్డి, మాధవి, నారాయణ, చంద్రకళ, రవి తదితరులు పాల్గొన్నారు.

## విజయదుర్గా ఆలయంలో శ్రావణ సందడి

*నేరేడుచర్ల ఆగష్టు 9 ప్రభాతవార్త*



శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా నేరేడుచర్ల శ్రీవిజయదుర్గా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి మొలుగు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించారు. విజయదుర్గ అమ్మవారు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పూజా కార ్యక్రమాల్లో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి రావడంతో సందడి నెలకొంది. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ క మిటి పర్యవేక్షించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## కోనో కార్పస్ చెట్లను తొలగించాలి

*నేరేడుచర్ల ఆగష్టు 9 ప్రభాతవార్త*



పర్యావరణానికి హాని కలిగించే కోనో కార్పస్ చెట్లను తక్షణమే తొలగించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఊట్కూరు భార్గవ్ సైదులు శుక్రవారం ఎంపిడివో సోమసుందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కోనో కార్పస్ చెట్లను అధిక సంఖ్యలో నాటడం వలన అవి ఆక్సిజన్ విడుదల చేయక ఈ చెట్లు ఉన్న ప్రాంతంలో ఆక్సిజన్ లెవల్స్ పూర్తిగా తగ్గిపోయి విషవాయువుని విడుదల చేస్తుందని, ఈ చెట్లపై శాస్త్రవేత్తలు అనేక అధ్యయనాలు జరిపి ఈ చెట్లు మనుషుల మధ్యపెరగడం చాలా ప్రమాదకరమని ధృవీకరించారని, ఈ చెట్ల గాలి పీల్చడం వల్ల శ్వాస సంబంధమైన జబ్బులు వస్తాయని, నేరేడుచర్ల నుండి దాచారం వరకు పెద్ద ఎత్తున మహా వృక్షాలుగా మారాయని వెంటనే తొలగించి పర్యావరణాన్ని పరిరక్షించాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండల కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి పెద్దవంగ అజయ్‌కుమార్, సైదులు, ఎల్లబోయిన మధు, యమగాని రాంబాబు పాల్గొన్నారు.

## మంచి ఆరోగ్యమునకు, మంచి పరిశుభ్రత అవసరం

### తిరునగరు గోపి

*మేళ్లచెరువు ఆగష్టు 9 ప్రభాతవార్త*



మండలంలోని వెంకటరామాపురం గ్రామంలో శు క్రవారం స్వచ్ఛదనం-పచ్చదనం , డ్రై డే కార్యక్రమాలను అన్ని వీధుల్లో నిర్వహించారు. ఈ కార ్యక్రమాలలో పాల్గొన్న మండల, గ్రామపంచాయితీల అధికారులు తిరునగరు గోపి మాట్లాడుతూ ప్రజలంతా మంచి ఆరోగ్యంగా ఉండేందుకు వాడ వాడలా,ప్రతి ఇంటిలో మంచి పరిశు భ్రత అవసరం అని అన్నారు. పరిశుభ్రత కార్య క్రమాలకు గ్రామ ప్రజలంతా సహకరించాలని పిలుపునిచ్చారు. అన్ని వీధుల్లో, మురికి కాలువల్లో మురికి నీటిని తొలగించి ఆయిల్ బాల్స్ ను, బ్లీచింగ్ పౌడర్‌ను వేయించి ప్రతి వీధిలో ఫాగింగ్ చేయించారు. ఈ కార్యక్రమాలలో ఆకాశపు పవన్‌కుమార్, నాగరాజు, శంభమ్మ,వెంకటేశ్వర్లు, రామిరెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేరేడుచర్లలో డ్రై డే

*నేరేడుచర్ల ఆగష్టు 9 ప్రభాతవార్త*



పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా శు క్రవార ం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 8వవార్డులో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. పాత నేరేడుచర్ల, శాంతినగర్ బటు ్టవానికుంట, రామాపురం, కోట్లగడ్డ గ్రామాలలో వీధి వీధి తిరుగుతూ ఇండ్లలో నిల్వఉన ్న మురుగు నీటిని తొలగి ంచాలని, పాత్రలలో నిల్వ ఉన్న నీరు పారబోయాలని అలా చెయ్యకపోతే దోమలు గుడ్లు పెట్టి దోమలు వ్యాప్తి చెందుతాయని దీంతో దోమలు కుట్టి మలేరియా, టైఫాయిడ్, డెంగ్యు జ్వరాలబారిన పడతారని వార్డు ఆఫీసర్ ఎస్.కె.నజీర్ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.వి.శివలక్ష్మి, సగేష్, ఆవుల రాములు, ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా సామూహిక కుంకుమార్చనలు, పారాయణములు

*మేళ్లచెరువు ఆగష్టు 9 ప్రభాతవార్త*

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీఇష్టకామే శ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆల యంలో శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక కంకు మార్చనలు, పారాయణములు, అభిషేకములు, హారతులు, అన్నప్రసాద వితరణ, దైవనామ సర్మణ భజనలు, గుడిసేవలు, విశేషఅర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి, ఈ కార్యక్రమాలలో కొంకపాక రాదాకృష్ణమూర్తిశర్మ, భాను కిరణ శర్మ, శివవిష్ణువర్దనశర్మ, రంగభట్టరాచార్యులు, వెంక టప్రసాదాచార్యులు, వాసుదేవాచార్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో ముత్యాలమ్మ పండుగ

*నేరేడుచర్ల ఆగష్టు 9 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధి లోని పాత నేరేడుచర్లలో శుక్రవారం ముత్యాలమ్మ పండ ుగను అత్యంత సాం ప్రదాయంగా భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. మొదట బొడ్రాయి, ముత్యాలమ్మ, బంగారు మైసమ్మ, దాలా బాల మ్మ, కోట మైసమ్మ, వన దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించి వన బోజనాలకు తరలి వెళ్లారు. ముత్యాలమ్మ పండుగ సందర్భంగా గ్రామంలో ఆడపడుచులు, బంధువులు రాకతో కోలాహలంగా సందడి నెలకొన్నది.

# వృక్షో రక్షతి రక్షిత

## స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంతలో పాల్గొన్న ఎమ్మెల్యే మందుల సామేల్

నూతనకల్,9ఆగష్టు,ప్రభాతవార్త:

వృక్షో రక్షతి రక్షిత: వృక్షాలను నాటి సంరక్షించినట్లయితే అవి మనలను రక్షిస్తాయని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం మాట్లాడుతూ మానవ మనుగడకు మొక్కలు జీవనాధారం అని అలాంటి మొక్కలను నాటి సంరక్షించి కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని,వాటిని రక్షించినట్లయితే అవి మనలను రక్షిస్తాయని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని జిల్లా వైద్యాధికారితో చరవాణి ద్వారా మాట్లాడారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన సేవలను అందించాలని సిబ్బందికి సూచించారు.అనంతరం మండల తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు పంపిణి చేశారు.ఈ



కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి,తుంగతుర్తి మార్కెట్ కమిటి చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్‌రెడ్డి, మండల స్పెషల్ అధికారి బాలు,తహసీల్దార్ శ్రీనివాసరావు,ఎంపిడివో సునీత,వైద్యాధికారి అశ్రితరెడ్డి, సిహెచ్‌వో చరణ్ నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు తోనుకూరి సైదులు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, నాయకులు మెంచు చక్రయ్య, కందాల దామోదర్‌రెడ్డి,బురెడ్డి సంజీవరెడ్డి,పన్నాల రమా మల్లారెడ్డి, బండపల్లల సాగర్,జటంగి గణేష్‌యాదవ్,సజ్జన్ నాయక్,విద్యాసాగర్‌రావు, బంటు క్రాంతి,ఇరుగు కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

# శ్రావణ శుక్రవారం పూజలు

ప్రభాతవార్త, సూర్యాపేట:



శ్రావణమాసం మొదటి శుక్రవారం పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శ్రీ సంతోషిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ తెల్లవారుజామునే శ్రీ సంతోషిమాతకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. భక్తులు సమర్పించిన పట్టు వస్త్రములు అమ్మవారికి అలంకరించి ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో గల శ్రీ చక్రమునకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సంతోషిమాత ఉద్యాపన వ్రతం నిర్వహించారు. అమ్మవారికి వడిబియ్యం పోశారు. శ్రావణమాసం మొదటి శుక్రవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని చీరలు, రవికలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. వైభవలక్ష్మి వ్రతం నిర్వహించారు. ఒకరికి ఒకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. అమ్మవారిని ప్రత్యేక ఊయ్యాలలో పవళింపు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులందరికీ అన్నప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు నూక వెంకటేశ గుప్త, కోశాధికారి పాలవరపు రామమూర్తి, కమిటీ సభ్యులు కొత్త మల్లికార్జున్, సోమ శ్రీశైలం, యమా వెంకటేశ్వర్లు, దేవరశెట్టి సోమయ్య, బెలిదే అశోక్, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఎస్ఐ వెంకట్ రత్నానికి సన్మానం

పెన్‌పహాడ్,9ఆగష్టు,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో గత 4 సంవత్సరాలనుండి విధులు నిర్వహిస్తూ ఇటీవల పోలీస్ శాఖ బదిలీలో భాగంగా మునగాల పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళుతున్న ఏఎస్ఐ వెంకటరత్నాన్ని ఎస్ఐ పెరిక రవీందర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పోలీసులు బాధ్యత రహితంగా పనిచేస్తే గుర్తింపు లభిస్తుందని,ఉద్యోగిఅన్న తరువాత బదిలీలు తప్పవని ఎస్ఐ వెంకటరత్నం పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో స్నేహభావంతో మెలిగేవారని,తాను బదిలీ అయిన చోట అందరి మన్ననలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాములు, హెడ్ కానిస్టేబుల్ మురళీధర్‌రెడ్డి, వెంకట్ నారాయణ, సిబ్బంది రమేష్, రవీందర్‌రెడ్డి, పిడమర్తి బాలకృష్ణ, లింగరాజు, సాయి, నగేష్, జావిద్, పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

పెన్‌పహాడ్,9ఆగష్టు,ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని మండల ప్రత్యేక అధికారి రాములు,మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్‌రావు అన్నారు.శుక్రవారం మండల పరిధి లోని సింగారెడ్డిపాలెం గ్రామంలో స్వచ్ఛద నం,పచ్చదనం 5వ రోజు కార్యక్రమంలో భాగంగా వన మహోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్ర మంలో ఈపిఎం అజయ్,ఏపివో రవి,పంచాయతీ కార్యదర్శి అఖిల్,ఫీల్డ్ అసిస్టెంట్ జ్యోతి, అంగన్వాడీ కార్యకర్తలు,వజ్రమ్మ,దివ్య ,తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాకు గురవుతున్న భూమికి హద్దు రాళ్లు పాతిన రెవెన్యూ సిబ్బంది

పెన్‌పహాడ్,9ఆగష్టు,ప్రభాతవార్త:



మండల పరిధిలోని అనంతారం గ్రామ శివారులోని సర్వే నెంబర్73/ఇ 2 ఎకరాల 6గుంటల విస్తీర్ణం గల భూమిని ప్రభుత్వం కొనుగోలుచేసి అవసరాల కోసం వినియోగించుకోకపోవడంతో కబ్జాకు గురైందని, అట్టి భూమికి రక్షణ కల్పించాలని అనంతారం గ్రామస్తుడు మామిడి అంబేద్కర్ తండ్రి దాసు సిఎం రేవంత్‌రెడ్డి ప్రజా దర్బారులో ఇచ్చిన వినతి పత్రానిన పరిశీలించిన అధికారులు శుక్రవారం అట్టి స్థలాన్ని సర్వే చేసి హద్దు రాళ్లు పాతారు. ఇట్టి సర్వేలో పాల్గొన్న ఆర్ఐ రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ ఇట్టి భూమిని ప్రభుత్వం ఇండ్ల స్థలం నిమిత్తం భూసేకరణ చేయడం జరిగిందని,ఇట్టి భూమిలో ఇంటి నిర్మాణానికి గాని,ఇండ్ల పట్టాలకు గాని ఎవరికీ జారీ చేయబడలేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్వేయర్ భాస్కర్,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయరాణి అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్ రెండులో బాలింతలకు గర్భిణీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఐఎఫ్ఎ మాత్రల గురించి పిల్లల బరువులు వ్యాధినిరోధక టీకాల గురించి తల్లులకు వివరించారు. గర్భిణీలను, బాలింతలను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పుట్ట సునీత, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత

నూతనకల్,9ఆగష్టు,ప్రభాతవార్త:



మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామానికి చెందిన గంట వెంకన్న ఇటీవల గుండె శస్త్ర చికిత్స చేయించుకోగా,గ్రామానికి చెందిన వారి స్నేహితులు 22 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి స్నేహితునికి బాసటగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పాండవుల లింగయ్య, పిల్లలమర్రి అశోక్,గంట రామకృష్ణ,గంట రవిశంకర్,వెంకన్న,గోపయ్య, సాలయ్య,మధుసూదన్, ఉమేష్,తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు పరామర్శ

నూతనకల్,9ఆగష్టు,ప్రభాతవార్త:



మండలంలోని నమస్తే తెలంగాణ దిన పత్రిక జర్నలిస్టుగా పని చేస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మండల కేంద్రానికి చెందిన బోయిల్ల శేఖర్ కుటుంబాన్ని మాజి మంత్రి ,సూర్యాపేట శాసన సభ్యులు గుంతకండ్ల జగదీష్‌రెడ్డి,తుంగతుర్తి మాజి శాసన సభ్యులు గాదరి కిషోర్ కుమార్‌లు శుక్రవారం పరామర్శించారు. శేఖర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.శేఖర్ కుటుంబానికి అండగా ఉండంటంతోపాటు ఆర్థిక సహాయం చేస్తామని హామి ఇచ్చారు.అనంతరం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు ఏనుగుతల మహేష్ తండ్రి ఏనుగుతల వీరయ్య,బిఆర్ఎస్ నాయకులు దంతాల శ్రీను భార్య సంధ్య ఇటీవల మృతి చెందగా,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయంగా ఒక్కొక్కరికీ 10వేల రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్యయాదవ్ ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్, చూడి లింగారెడ్డి, జక్కి పరమేష్,రేసు వెంకటేశ్వర్లు, మాజి ఎంపిటిసి గాడుదుల రజిత ,లింగరాజు యాదవ్, గ్రామశాఖ అధ్యక్షులు ఇరుగు అంజయ్య, వార్డు సబ్యులు గౌడచర్ల లింగయ్య, కుమ్మనబోయిన అనిల్ యాదవ్, కృష్ణమాచారి, నారాయణ,సందీప్ ,వెంకన్న, కృష్ణ,రామస్వామి, మహేష్,మోజేష్,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

మోతె,9ఆగష్టు,ప్రభాతవార్త:

రూరల్ అగ్రికల్చర్ వర్క్ ఎక్స్పీరియన్స్ ప్రోగ్రాంలో భాగంగా లయోలా అకాడమి బిఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛభారత్‌పై అవగాహన కల్పించారు.విద్యార్థులకు మ్యాప్ ద్వారా స్వచ్ఛభారత్ , గ్రామీణ వ్యవసాయ స్థితిగతులపై అగ్రికల్చర్ విద్యార్థులు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హనరాచల్,అంజలి,ఈశా,శ్వేత,సుస్మిత, స్నేహ, తదితరులు ఉన్నారు.

# మహిళ సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## చైర్మన్ బండ్రు శోభారాణి

ఆలేరు ప్రభాతవార్త:

మహిళా సాధికారతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా ముందుకు వెళుతుందని తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ బండ్రు శోభారాణి అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో స్థానిక పాల సెంటర్‌లో ఏర్పాటు చేసిన మహిళ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో కానంరగెస్ నపభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశారని, రైతులకు మూడు విడతల్లో రైతులకు రుణమాఫీ చేసి, త్వరలో మూడో విడతగా రెండు లక్షల వరకు రుణమాఫీ చేసి రైతులకు అండగా ఉండే ప్రభుత్వం ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని కొనియాడారు. ఆలేరును రెవెన్యూ డివిజన్ చెయ్యాలని చేసిన అనేక కార్యక్రమాల్లో పాల్గొని పోరాడిన నేను తప్పకుండా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకేతానని అన్నారు. అదేవిధంగా మహిళా కార్పొరేషన్ నుండి రాబోయే రోజుల్లో మహిళలకు



ఆటో కిట్‌లు ఏర్పాటు చేసి వారికి శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి.సలీం, ఆరే రాములు, మాల్లెడి సాంబిరెడ్డి, ఎండి.గౌస్, గ్యాదపాక దీపా, పాము అనితా, చింతకింది రేణుక, ఐల లతా, భోగ సంతోష్, ఆంజనేయులు, కొమురయ్య, దడిగే ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

# సేవ రత్న పురస్కార అవార్డు గ్రహీత కుమారస్వామి

ఆలేరు ప్రభాతవార్త:

ఎస్ఎల్‌సి సంస్థ రాష్ట్ర స్థాఇలో అందించే కళాకార్ సేవా రత్న పురస్కారానికి ఇటీవల ఆలేరు పట్టణానికి చెందిన నవతెలంగాణ దినపత్రిక రిపోర్టర్ యేలుగల కుమారస్వామి ఎంపికవగా హైదరాబాద్, చిక్కడపల్లిలోని త్యాగరాయ గాన సభలో, మహిళా సహకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, ప్రజా యుద్ధనౌక కవి, రచయిత, గాయకుడు, ఏపూరి సోమన్న, ఎస్ఎల్‌వి, సేవా వేదిక చైర్మన్ ఎల్‌వి కుమార్, హైకోర్టు అడ్వకేట్ రాపోలు ప్రభాకర్, ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల్ శ్రీనివాస్‌ల చేతుల మీదుగా ఉత్తమ జర్నలిస్ట్‌గా, సామాజిక సేవ పురస్కారాన్ని, షీల్డ్, ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది. అవార్డుల పురస్కార కార్యక్రమంలో ఎస్ఎల్‌పి ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న, ఎస్‌జెఆర్ ఫౌండేషన్ చైర్మన్‌లు సామ శ్రీధర్, పంజాల వెంకట్ గౌడ్, తెలంగాణ మహిళా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గంగపురం పద్మ, ప్రముఖ



ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య, ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు కుక్కటపు చంద్రశేఖర్‌తో పాటు పలువురు ప్రముఖులు హాజరై అభినందించారు.

# ఉత్తమ జర్నలిస్ట్‌గా సేవారత్న అవార్డు అందుకున్న గుర్రాల నాగరాజు

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ యాదాద్రి భువనగిరి జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా మీడియా వృత్తిలో జర్నలిస్ట్‌గా కొనసాగుతూ పలు ప్రింట్, అండ్ ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా సంస్థల్లో పని చేస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యలపై పలు ప్రత్యేక కథనాలు రాస్తూ, సామాజికంగా, రాజకీయంగా ప్రజలను, యువతని చైతన్య పరుస్తు సేవలు అందిస్తున్నందుకు గాను యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన జర్నలిస్ట్ గుర్రాల నాగరాజుకి ఉత్తమ జర్నలిస్ట్‌గా సేవారత్న అవార్డు(పురస్కారం) లభించింది. ఈ అవార్డు ఎస్ఎల్‌పి చారిటబుల్ ట్రస్ట్, ఎస్‌జెఆర్ ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని చిక్కడపల్లిలో త్యాగరాయ కళాభవనంలో బహుజన యుద్ధ నౌక ఏపూరి సోమన్న, హైకోర్టు అడ్వకేట్ రాపోలు భాస్కర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాకు ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని, నిజానికి జర్నలిజం వృత్తి ఉంటేనే కత్తిమీద సాములాంటిదని, ఎన్నో ఒడిదోడుకులను నిత్యం ఎదుర్కొంటూ వార్తలు రాయాల్సిన పరిస్థితి ఉంటుందని అన్నారు. జర్నలిస్ట్ అంటేనే సరైన వేతనం లేని కలం కార్మికులు వారికి ఇలాంటి అవార్డులతో అయిన గుర్తింపు ఇవ్వడం మాలాంటి ఎందరో జర్నలిస్టుల పనికి దక్కిన గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. మీడియా రంగ ప్రయాణంలో గతంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలైన న్యూస్ టివి 99, ఎస్ఎస్‌సి న్యూస్ ఛానెల్, ఎస్ 10, ఇండియన్ హెరాల్డ్, కానుక దినపత్రిక, సామాజిక తెలంగాణ పత్రికలలో ప్రజా సమస్యలపై నిరంతర వార్త రచన, పలు



ప్రత్యేక కథనాలు రాశానని, ప్రస్తుతం క్యూ న్యూస్, శనార్తి తెలంగాణ పత్రికలో కూడా పని చేస్తూ ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నాని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత బాధ్యతగా విధులు నిర్వహిస్తానని అన్నారు. ఈ అవార్డులు అందించిన ఎస్ఎల్‌పి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రముఖ గాయకురాలు లక్ష్మి ప్రసన్న, ఎస్‌జెఆర్ ఫౌండేషన్ చైర్మన్‌లు సినీ నిర్మాతలు సామ శ్రీధర్ గుప్తా, సర్దార్ పంజాల వెంకటేశ్ గైడ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గంగాపురం పద్మ, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి, ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు కుక్కటపు చంద్రశేఖర్, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాద్రాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మహ్మద్ శానుర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్సైకి రివార్డు అందజేసిన సీపీ

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల ఎస్సై తక్కుద్దీన్‌కు రాచకొండ సిపి సుధీర్‌బాబు రివార్డును అందజేశారు. శుక్రవారం హైదరాబాద్ రాచకొండ సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డిసిపి రాజేష్ చంద్ర మాట్లాడుతూ.. చౌటుప్పల్‌లో పోలీస్ స్టేషన్ పరిధిలో బస్సులో రెండు కిలోల బంగారం దొంగతనం కేసులో నేర పరిశోధనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు తుర్కపల్లి ఎస్ఐ తక్కుద్దీన్‌కి సీపీ సుధీర్ బాబు రివార్డును అందజేసినట్టు తెలిపారు. అనంతరం డిసిపి, సీపీలు అభినందించారు.



## యాద్రాద్రి భువనగిరి వార్త

# రాత్రికి రాత్రికె ట్రాక్టర్ దగ్ధం

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు మండల కేంద్రం పటేల్ గూడెం గ్రామంలో గురువారం రాత్రి సర్పంచ్ పుల్గం పద్మ యాదిరెడ్డికి చెందిన 8 లక్షల విలువైన జాన్డీర్ ట్రాక్టర్ మోడల్ నెంబర్ 2012, రోటవేటర్ మోడల్ ట్రాక్టర్‌ని వ్యవసాయ భావి వద్ద తగాదాల కారణంగా కొందరు పడరాని వ్యక్తులు పెట్రోల్ చల్లి దగ్ధం చేశారు. విషయం తెలుసుకున్న ఎస్సై వెంకట శ్రీను ఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. గత కొంతకాలంగా కొందరు వ్యక్తులు తనను నష్టపరిచే చర్యలకు పూనుకుంటున్నారని బాధితుడు పులుగం యాదిరెడ్డి తెలియజేశారు. ట్రాక్టర్ దగ్ధం కారణంగా తనకు రూ.8లక్షలు నష్టం జరిగిందని, న్యాయం చేయాలని కోరారు. నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

## ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకం సామాజిక బాధ్యతగా గుర్తించాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛదనం కోసం చెట్ల పెంపకం సామాజిక బాధ్యతగా గుర్తించాలని కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పచ్చదనం-స్వచ్ఛధనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపాలిటీలోని రవీంద్రభారత్ నగర్, మాటూరి బస్తిలోని ప్రభుత్వ స్థలాలలో మొక్కలు నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకై పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మొక్కల పెంపకం చేపట్టాలని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించే బాద్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని, ఇంటి ముందు, పేరడీ, ఖాళీ స్థలాల్లో మొక్కల పెంపకం చేపట్టి వాటిని సంరక్షించుకోవాలని కోరారు. నేటి యువత పుట్టినరోజు వేడుకలకు వృధా ఖర్చులు చేయకుండా సామాజిక బాధ్యతగా గుర్తించి వారి పేరిట ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించి పర్యావరణ పరిక్షణలో భాగంగా తమ వంతు కృషి చేయాలని యువతకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ హమీద్ బాలరాజు, వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి వారోత్సవాలు జయప్రదం చేయండి

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 9 ప్రభాతవార్త

ఈనెల 11న హైద్రాబాద్ రవీంద్ర భారతిలో జరిగే సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి వారోత్సవాలు జయప్రదం చేయాలని మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ టౌన్‌హాల్‌లో స్థానిక గౌడ నాయకులతో కలసి జయంతి వారోత్సవాల గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనుల రాజ్యాదికారం కోసం పోరాడిన ధీరుడు సర్వాయి పాపన్నగౌడ్ అన్నారు. గోల్కొండ నవాబుల అండతో స్థానిక జమీందార్లు, జాగీర్దార్లు ప్రజలను దోచుకుంటుంటే తిరుగుబాటు చేసి గోల్కొండ కోటను కొల్లగొట్టి బహుజనులకు సంపదను పంచిన పోరాటయోధుడు సర్వాయి పాపన్నగౌడ్ అన్నారు. పాపన్నగౌడ్ జయంతి వారోత్సవాలకు పెద్ద ఎత్తున నాయకులు తరలి రావాలని కోరారు. ఈ



కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు ఎలక వెంకటేశ్వర్లుగౌడ్, పుట్ట నర్సింహగౌడ్, బంటు సైదులుగౌడ్, నర్సింహగౌడ్, అభిమన్యుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మేళ్లచెరువును స్వచ్ఛ మండలంగా తీర్చిదిద్దాలి

### ప్రతి ఇల్లు పూలు, పండ్లు, మొక్కలతో పచ్చదనం

### తహసిల్దార్ జ్యోతి

మేళ్లచెరువు ఆగష్టు 9 ప్రభాతవార్త

మండలంలోని హేమ్లతండలో శుక్రవారం జరిగిన స్వచ్ఛదనం- పచ్చదనం డ్రై డే కార్యక్రమాలలో పాల్గొన్న తహసిల్దార్ పోలేని జ్యోతి మాట్లాడుతూ మేళ్లచెరువు మండలంలోని అన్ని గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా, స్వచ్ఛ మండలంగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రతి ఇల్లు పూల మొక్కలతో, పండ్ల మొక్కలతో పచ్చదనంతో నిండేందుకు మహిళలంతా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రతి ఇల్లు, ప్రతి బజారు శుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని, దోమలను, ఈగలను నివారించేందుకు అన్నిజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులను, విష జ్వరాలను అరికట్టాలని కోరారు. స్వచ్ఛ దనం- పచ్చదనం



గురించి, ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. గ్రామ పంచాయితీలో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కనిశెట్టి నాగేంద్రబాబు, గ్రామ పంచాయితీ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అధిక సంఖ్యలో తండా ప్రజలు పాల్గొన్నారు.

# చెట్లను శ్రద్ధగా పెంచాలి, పర్యావరణాన్ని పరిరక్షించాలి

### ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ

మేళ్లచెరువు ఆగష్టు 9 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో శుక్రవారం స్వచ్ఛదనం - పచ్చదనం, డ్రై డే కార్యక్రమాలలో పాల్గొన్న ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ మాట్లాడుతూ ఇక్కడ సిమెంట్ పరిశ్రమలు అధికంగా ఉన్నందున భారీ సంఖ్యలో చెట్లను శ్రద్ధగా పెంచాలని, పర్యావరణమును పరిరక్షించాలని, పెద్ద సంఖ్యలో మొక్కలను నాటి పెంచేందుకు గ్రామ ప్రజలంతా సహకరించాలని కోరారు. స్వచ్ఛదనం- పచ్చదనం, వన మహోత్సవం , డ్రై డే కార్యక్రమాల గురించి వివరించారు. పారిశుద్ధ్యం, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సీజనల్ వ్యాధులను పారద్రోలాలని పిలుపునిచ్చారు. శానిటేషన్, క్లోరినేషన్, ప్లాంటేషన్ గురించి ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. మండలంలోని వెంకటరామాపురం, ఎర్రగట్టు తండా, వేపలమాదారం, వెల్లటూరు, హేమ్లతండా, కప్పలకుంట తండా, మంగలికుంట తండా, కందిబండ, నల్లబండగూడెం, రేవూరు, రామాపురం, యతిరాజపురంతండ, రామాంజనేయతండా గ్రామ పంచాయితీలలో స్పెషల్ ఆఫీసర్లు తిరునగరు గోపి, పెద్ది శ్రీనివాసగౌడ్, డాక్టర్ ఉషారాణి,గ్రామ పంచాయితీ కార్యదర్శులు మహ్మద్ అబ్దుల్ ఫరీద్, ఆకాశపు పవన్‌కుమార్,



షేక్ మోసిన్, పందిళ్లపల్లి గురవారెడ్డి, కొత్త ఉపేందర్, కనిశెట్టి నాగేంద్రబాబు,గుగులోతు నాగలక్ష్మి, షేక్ రషీద్, బండి రామకృష్ణ, కాంపాటి వెంకటేశ్వర్లు, మూనావత్ శ్రీనివాసరావు, గోరుగంటి దీప్తి, చక్కెర రాజశేఖర్‌రెడ్డిల ఆధ్వర్యంలో అన్నిగ్రామాలలో స్వచ్ఛదనం- పచ్చదనం, డ్రై డే కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో వైద్య సిబ్బంది, గ్రామపంచాయితీ సిబ్బంది, ఆశకార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# బదిలీలు, పదోన్నతులపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సన్మానం

నేరేడుచర్ల ఆగష్టు 9 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోన్నతి పొంది బదిలీపై వెళ్లిన, మరియు నూతనంగా పాఠశాలకు విచ్చేసిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు శుక్రవారం ఘనంగా సన్మానం చేశారు. ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల పదోన్నతుల్లో వ్యాయామ ఉపాధ్యాయుడు బత్తిని హుసేన్, హిందీఉపాధ్యాయురాలు మహ్మద్ యాస్మిన్‌లు పదోన్నతిపై పాఠశాలను వీడిపోయారు. ఇదేవిదంగా ఇతర పాఠశాలల నుండి పెంచికల్‌దిన్న పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులకు విద్యార్థులు, సహోధ్యాయులు పూలమాలతో, పట్టు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగుల జీవితాలలో బదిలీలు, పదోన్నతులు సర్వసాధారణంగా ఉంటాయని, ఏపాఠశాలలో పని చేసినా కూడా ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం వీడ్కోలు పొందిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.రాఘవరెడ్డి, ఎల్.గోపయ్య, కె.ఆర్.శ్యాంసుందర్‌రావు, కె.యాదయ్య, ఎస్.అనిల్‌కుమార్, కె.సైదులు, డి.ఏసుపాదం, బి.లింగయ్య, నవీన్‌కుమార్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## హుజూర్ నగర్ వార్త

# గొర్రెల రుణం చెక్కుల పంపిణీ

హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్టు 9 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో దీర్ఘకాలిక గొర్రెల రుణం రూ.8 లక్షలు చెక్కులను చైర్మన్ జక్కుల నరేందర్ శుక్రవారం రైతు జడ సత్యనారాయణకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ పొందిన రైతులు తిరిగి కొత్త రుణాలు పొందాలని అన్నారు. అలాగే పీఏసిఎస్‌పరిధిలో దీర్ఘకాలిక రుణాల మంజూరుకు అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందిరాల లక్ష్మి, దేవరం మల్లీశ్వరి, దుగ్గి బ్రహ్మం, కటారి శ్రీనివాస్, కందుల పద్మ, రాయల వెంకటేశ్వర్లు, సెక్రటరీ పులిచింతల నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# మేళ్లచెరువును స్వచ్ఛ మండలంగా తీర్చిదిద్దాలి

### - ప్రతి ఇల్లు పూలు, పండ్లు, మొక్కలతో పచ్చదనం

### తహసిల్దార్ జ్యోతి

మేళ్లచెరువు ఆగష్టు 9 ప్రభాతవార్త

మండలంలోని హేమ్లతండలో శుక్రవారం జరిగిన స్వచ్ఛదనం- పచ్చదనం డ్రై డే కార్యక్రమాలలో పాల్గొన్న తహసిల్దార్ పోలేని జ్యోతి మాట్లాడుతూ మేళ్లచెరువు మండలంలోని అన్ని గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా, స్వచ్ఛ మండలంగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రతి ఇల్లు పూల మొక్కలతో, పండ్ల మొక్కలతో పచ్చదనంతో నిండేందుకు మహిళలంతా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రతి ఇల్లు, ప్రతి బజారు శుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని, దోమలను, ఈగలను నివారించేందుకు అన్నిజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులను, విష జ్వరాలను అరికట్టాలని కోరారు. స్వచ్ఛ దనం- పచ్చదనం గురించి, ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. గ్రామ పంచాయితీలో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కనిశెట్టి నాగేంద్రబాబు, గ్రామ పంచాయితీ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అధిక సంఖ్యలో తండా ప్రజలు పాల్గొన్నారు.


# కందిబండలో దోమలను నివారించాలి

మేళ్లచెరువు ఆగష్టు 9 ప్రభాతవార్త



మండలంలోని కందిబండ గ్రామంలో శుక్రవారం జరిగిన స్వచ్ఛదనం- పచ్చదనం, డ్రై డే కార్యక్రమాలలో గ్రామ పంచాయితీ కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ గ్రామ పురవీధుల్లో దోమలు అధికంగా ఉన్నందున దోమలను నివారించేందుకు గ్రామ ప్రజలంతా శ్రద్ధ చూపాలని కోరారు. అన్ని వీదుల్లో, ఇంటి పరిసరాలలో,పశువుల కోట్టాల లో మురికి నీటిని తొలగించి ఫాగింగ్ చేయించారు. ఈ కార్యక్రమాలలో అన్నిశాఖల సిబ్బంది, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్

మోత్కూరు ప్రభాతవార్త:



స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాలు భాగంగా మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని గుండాల క్రాస్ రోడ్ నుండి మోత్కూర్ బ్రిడ్జి వరకు మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మి నరసింహ రెడ్డి శుక్రవారం మొక్కలు నాటారు. నాటిన మొక్కలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని గుర్తు చేశారు. స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంతో మొక్కలు నాటి స్వచ్ఛ మోత్కూర్ మున్సిపల్ సాధించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్, కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, కుమారస్వామి, విజయ, కో ఆప్షన్ సభ్యులు పోలినేని ఆనందమ్మ, ఎండి.సాయిని, సుల్తానా, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన చేనేత కార్మికులందరికీ సంఘాలో సభ్యత్వం ఇవ్వాలి

**-చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు**

మోత్కూరు ప్రభాతవార్త:



మగ్గం నేస్తూ, అర్హత కలిగిన చేనేత కార్మికులందరికీ సంఘాలలో సభ్యత్వాలు(వాటాలు) ఇవ్వాలని చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. పాలడుగు చేనేత సహకార సంఘంలో సభ్యత్వాలు ఇవ్వాలని కోరుతూ రాఘవాపురం, పాలడుగు గ్రామాల చేనేత కార్మికులు, అసిస్టెంట్ డైరెక్టర్ హైండ్లుమ్ అండ్ టెక్స్‌టైల్స్ (ఏడీ) యాదాద్రిభువనగిరికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుండు ఆనంద్, ఎలగందుల అంబాదాస్, గుండు అరుణ్, కుమార్, కూరపాటి బిక్షపతి, గుండు సత్యనారాయణ, కూరపాటి నగేష్, వడ్డేపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మెంట నాగేష్

మోత్కూరు ప్రభాతవార్త:

మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీనగర్ కాలనీలో గత మూడు రోజుల కురిసిన వర్షాలకు కాలనీలోని వాటర్ ట్యాంకు వద్ద మురికి గుంటలే ఏర్పడి ప్రజలు నానా ఆబ్బందులు పడుతున్న దృశ్యాన్ని గ్రహించిన మాజీ వార్డు సభ్యుడు మెంట నాగేష్ వెంటనే స్పందించి జెసిబి సహాయంతో మురుకు గుంటలు పూడిపించాడు. అంతేకాకుండా ఆ ప్రాంతంలో దోమలు, వీధి కుక్కలు అపరిశుభ్రంగా ఉండడంతో మట్టి పోసి పరిసర ప్రాంతాన్ని శుభ్రం చేశారు. మానవత్వం చాటుకున్న మెంట నాగేష్‌ను కాలనీవాసులు బల అని అంటున్నారు. కాలనీవాసులు ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.



## సాయి కిరణ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సామేలు

తిరుమలగిరి ప్రభాతవార్త:



తిరుమలగిరి మండలం పరిధిలో బండ్లపల్లి గ్రామానికి చెందిన జనగాం సాయికిరణ్ మరణించిగా శుక్రవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట తిరుమలగిరి కాంగ్రెస్ పారర్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, జమిలాల్, సోమనరసయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరిలో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయడం హర్షనీయం

తిరుమలగిరి ప్రభాతవార్త:



తిరుమలగిరి మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేయించి జీవో తీసుకువచ్చిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శాగంటి రాములు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. ఈ సం ఆయన మాట్లాడుతూ.. తుం గతుర్తి నియోజకవర్గంలో జూని యర్ కాలేజీ ఏర్పాటుకు సహక ిరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రుల సహకారంతో తుంగతుర్తి శాసనసభ ్యులు పట్టుబట్టి తిరుమలగిరికి కాలేజీ మంజూరు చేయించారని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో వచ్చిన హామీని నిలబెట్టుకున్న ఘనత దక్కిందని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి బహుమతిగా ఇవ్వాలని ఆయన మండల ప్రజలను కోరారు.

## మున్సిపాలిటీలో పారిశుధ్యంపై సిబ్బందికి అవగాహన

తిరుమలగిరి ప్రభాతవార్త:



తిరుమలగిరి మున్సిపాలిటీలో పట్టణ ఆరోగ్య పారిశుద్ధ కమిటీ మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఇందులో వార్డుల కమిటీకి పలు వార్డులలో సమస్యలు వెంటనే తీర్చాలని, అధికారులకు, వార్డు ఆఫీసర్లుకు ఆదేశించారు. ఈ పనులన్ని త్వరలో పూర్తి చేయాలని ఆమె తెలిపారు. వానాకాలం ఉన్నందున నీరు నిల్వ ఉండి దోమలు ప్రవేశించి డెంగ్యూ వ్యాధులు వస్తాయని, మున్సిపాలిటీలో ఎక్కడ మురికి నీరు నిలువ లేకుండా చూసుకోవాలని వారు ఆఫీసర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రామ దుర్గా రెడ్డి, మేనేజర్ బుచ్చిబాబు, వైద్య సిబ్బంది, ఆశా వర్కరులన, అంగన్వాడీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.




## యువత స్వయం ఉపాధి వైపే మొగ్గు చూపాలి

నాగారం 09 ప్రభాతవార్త



యువత స్వయం ఉపాధి వైపే మొగ్గు చూపాలని ఎస్ఐ ఐలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన వంగూరి అంజి యాదవ్ హెచ్‌పి పెట్రోల్ బంక్ ఎదురుగా జనగాం సూర్యాపేట ప్రధాన రహదారి వెంట నూతనంగా న్యూ హైదరాబాది అమృత తుల్య బెల్లం టీ సెంటర్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఇతరులపై ఆధారపడకుండా స్వశక్తితో స్వయం ఉపాధిని పెంపొందించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. స్వయం ఉపాధిని ఏర్పరచుకోవడం వల్ల చెడు వ్యసనాలకు దూరంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఎస్ఐ వెంకట్‌రాములు, ఎలమకంటి సోమయ్య, భయ్యం వెంకన్న, కన్నెబోయిన మల్లేష్, వంశీ, యాదగిరి, కన్నెబోయిన బద్రి, శ్రవణ్, కత్తుల వెంకన్న, చిన్న ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నిషియన్స్ సంక్షేమ బోర్డు ఏర్యాటు చేయాలి

నాగారం 09 ప్రభాతవార్త



ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నిషియన్స్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నిషియన్స్ ఫెడరేషన్ నాగారం మండల అధ్యక్షులు షేక్ జానీ పాషా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ బ్రహ్మయ్యకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రిషియన్స్ తప్పక లేబర్ కార్డు తీసుకోవాలని ప్రభుత్వం ద్వారా అందే అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొడాలి అవిలయ్య, కోశాధికారి మదార్, సహాయ కార్యదర్శి సురేష్, రాంబాబు, కుమార్, యాదగిరి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

**-పెద్దపడిశాల ఏఎన్ఎం ఉపేంద్ర**

గుండాల ప్రభాతవార్త:



మండలంఓలని పెద్దపడిశాల గ్రామంలో వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధులు, మలేరియా, డెంగు వంటి వ్యాధుల గురించి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పెద్దపడిశాల ఏఎన్ఎం ఉపేంద్ర అన్నారు. పెద్దపడిశాల గ్రామపంచాయతీలోని కొన్ని ఇండ్లలో ప్లాస్టిక్ వస్తువుల, నీటితొట్టిల్లో నిలువ ఉన్న నీటిని చూసి దోమలు వ్యాపించి వ్యాధుల బారిన పడతారని ప్రజలకు అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు ఆరోగ్యంగా ఉండడానికకి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు చర్లపల్లి శోభ, మంజుల, విబికే శాఖాపురం రమాదేవి, గ్రామ పంచాయతీ సిబ్బంది బందెల బుచ్చమ్మ, గడ్డం మంజుల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

వలిగొండ ప్రభాతవార్త:



యువజన కాంగ్రెస్ 64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల పరిధిలోని టేకుల సోమారం గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్ జెండా ఆవిష్కరణ చేసి, అనంతరం యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు బీవి శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు శివసేనా రెడ్డి పిలుపుమేరకు చెట్లు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని వరుణ్, మండల అధ్యక్షులు బత్తిని నగేష్, నాయకులు పడమటి గణేష్, సురేష్, నరేందర్, లింగస్వామి, చేగూరి గణేష్, ఉదయ్, సాయి, వినయ్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్లు మానవ మనుగడకు దోహదపడుతాయి

వలిగొండ ప్రభాతవార్త:



చెట్లు మానవ మనుగడకు, ప్రాణ కోటికి జీవన మనుగడకు దోహదపడుతాయని చౌటుప్పల్ డీఎల్పీఓ ప్రతాప్ నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డ్రై డే కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆసుపత్రి ఆవరణ పరిశీలించి గుంతల్లో నిలిచిన నీటిని తొలగింపజేసి డ్రై డేపై సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. అనంతరం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాటిన ప్రతి మొక్కను సంరక్షించి వృక్షంగా ఎదిగేటట్లు సిబ్బంది చర్యలు తీసుకోవాలని, ప్రతి జీవి జీవించాలంటే చెట్లేనని, చెట్లు లేకుండా జీవనకోటి భూమి మీద ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి స్వర్ణలత, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఏఎన్ఎం శ్రీలత, బాబు తదితరులు పాల్గొన్నారు.

## గర్భినీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

**-ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జ్యోతి**

మోటకొండూర్ ప్రభాతవార్త:



గర్భిణీ స్త్రీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని, పౌష్టికాహారం తీసుకుంటేనే బిడ్డలకు పాలు సమృద్ధిగా దొరుకుతాయని ఐసిడిఎస్ ఆలేరు ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ జ్యోతి అన్నారు. ఆమె శుక్రవారం మండల పరిధిలోని వర్టూర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలలో శుక్రవారం తల్లులతో నిర్వహించిన సభలో పాల్గొని మాట్లాడారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవాలసిన జాగ్రత్తలు, రక్త హీనత, బిడ్డకు క్రమం తప్పకుండా తల్లిపాలు పట్టాటలని, చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంనగ్వాడీ టీచర్లు పి.సుజాత, ఎం.దమ్మ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదర్

భువనగిరి ప్రభాతవార్త:



కోర్టు ప్రాంగణములో 15 ఆగస్టు, 2023 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని భువనగిరి న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల పోటీలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికే కాకుండా అందరి మధ్య స్నేహ శీలతను పెంపొందిస్తుందని, ముఖ్యంగా న్యాయశాఖలో ఉన్నవారికి మానసిక వత్తిడి ఎక్కువ ఉంటుందని, ఇటువంటి క్రీడలు కాస్త మానసిక ఊరట కలిగిస్తుందని తెలిపి భువనగిరి న్యాయవాదుల సంఘాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన జూనియరల్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్ రావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.కవిత, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బి.హరినాథ్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్ జైల్లో ఫ్రీసన్ లీగల్ ఎయిడ్ క్లినిక్

భువనగిరి ప్రభాతవార్త:

రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాలు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు సూచనల మేరకు భువనగిరిలోని సబ్ జైలులో ప్రిసన్ లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి, భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వి.మాధవిలత నిర్వహించారు. ఈ క్లినిక్ ద్వారా జైలులో ఖైదీలకు న్యాయ సేవలను న్యాయ సహాయ కేంద్రం న్యాయవాదులు ఎస్.జైపాల్, జి.శంకర్‌ల ద్వారా అందజేయబడుతాయని తెలిపారు.



## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

తిరుమలగిరి ప్రభాతవార్త:



ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని శుక్రవారం ప్రభుత్వ గిరిజన బాలుర వసతిగృహం, బాలికల వసతి గృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా దామెర శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఈనాడు ఆదివాసీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, ఆదివాసీ చట్టాలను సవరించాలని హక్కులను కాపాడాలని ఆయన అన్నారు. ఆదివాసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే కాకుండా వారి హక్కులను కాపాడాలని కోరారు. అపార ఖనిజ సంపద సహజ వనరులు ఉన్నటువంటి అటవీ ప్రాంతాన్ని ఆదివాసుల హక్కుగా పరిగణించి కార్పొరేటర్ శక్తుల నుంచి వాటిని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ లింగయ్య, సాయిరాం, ఉపాధ్యాయులు దామల ఎల్లయ్య, హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుస్తులు పంపిణీ

తిరుమలగిరి ప్రభాతవార్త:




మండలంలోని అనంతారం ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా అందించే రెండవ విడతగా దుస్తులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్లగుండ్ల సోమయ్య శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. ప్రభుత్వము నుండి ఉచిత దుస్తులు, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం అందిస్తుందన్నారు. రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు స్కావెంజర్లను నియమించినందున తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పాఠశాలలకు ఉచితంగా కరెంటు అందించడం సంతోషమన్నారు. గతంలో స్కావెంజర్ లేక తరగతి గదులు పాఠశాల ఆవరణములో అనేక అసాంఘిక కార్యక్రమాలు జరిగేవని, పాఠశాల ఆవరణలు అపరిశుభ్రంగా ఉండేవని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాటి వెంకటయ్య, కె.వెంకటరమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాటిపాములలో మెటల్, సిసి రోడ్ల పనులు మంజూరుకు చర్యలు

తిరుమలగిరి ప్రభాతవార్త:

మండలంలోని తాటిపాముల గ్రామానికి మెటల్ రోడ్లు, సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువల పనుల మంజూరు కోసం పంచాయతీరాజ్ డీఈ ఎల్.బాబురావు శుక్రవారం గ్రామంలో పరిశీలించారు. జిల్లా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి సొంత గ్రామానికి మెటలన రోడ్లు, సిసి రోడ్లు, డ్రైనేజీలు లేకపోవడంతో గ్రామ ప్రజలు మంత్రిని కలిసి పనులు మంజూరు చేయాలని విజ్ఞప్తి మేరకు మంత్రి ఆదేశాలతో ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు సహకారంతో గ్రామంలో పనుల మంజూరు కోసం పరిశీలించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి యాదగిరి, పాలబిందేల లక్ష్మయ్య, ఎర్ర యాదగిరి, తాటిపాముల నర్సింహా, బోయపల్లి కిషన్, పరశురాములు, కృష్ణయ్య, రమేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే సుంకిశాలకు ముప్పు

మొదటి పేజీ తరువాయి :

నాయకులు ఎందుకు విమర్శలు చేస్తున్నారో అర్థం కావడం లేదు. సుంకిశాల అన్ని పనులు బిఆర్ఎస్ హయంలోనే జరిగాయని అన్నారు. సుంకిశాల ప్రాంతాన్ని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సైతం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించిందన్నారు. ప్రాజెక్టు కూలిన ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపిస్తామన్నారు. జరిగిన నష్టాన్ని నిర్మాణ సంస్థే భరిస్తుందన్నారు. ఘటనపై విచారం వ్యక్తం చేస్తున్నామని అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ పనులు పూర్తి చేయాలని మంత్రి





తుమ్మల పేర్కొన్నారు. గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ గోదావరి నదిపై ప్రాజెక్టుల నిర్మాణం జరిగినంత వేగంగా కృష్ణా నది ప్రాజెక్టుల పనులు జరగడం లేదని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. సుంకిశాల ప్రాజెక్టు ఎందుకు ప్రారంభించారో కెసిఆర్, కెటిఆర్‌కే తెలియాలని వ్యాఖ్యానించారు. హైదరాబాద్, సికింద్రా బాద్, జంట నగరాలకు తాగునీరు అందించేందుకు సుంకిశాల అవసరం లేదని అభిప్రాయపడ్డారు. ఇది కెసిఆర్ మానస పుత్రికనో లేక కెటిఆర్ మానస పుత్రికనో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీపై కెటిఆర్ రాజకీయ విమర్శలు చేయడం సరికాదన్నారు.

# ఎల్ఆర్ఎస్ ప్రక్రియ వేగవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి :

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 9 ప్రభాతవార్త*

భూముల క్రమబద్ధీకరణ కోసం చేసుకున్న దరఖాస్తుల ఎల్ఆర్ఎస్ ప్రక్రియను ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పూర్తి చేయాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్ అండ్ డైరెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. శుక్ర వారం హుజూర్‌నగర్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వ భూముల ఆక్రమణలు జరగకుండా సంబందిత అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన తర్వాతనే ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు తీసుకోవాలన్నారు. అనుమతులు లేని వెంచర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను కోరారు. వర్షాకాలంలో



డెంగ్యు, మలేరియా, సీజనల్ జ్వరాలు వ్యాపించకుండా శానిటేషన్, ఫాగింగ్ చేయడంతోపాటు నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేసి దోమలు అభివృద్ధి చెంద కుండాచర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాల్టీ పరిధిలో పారిశుధ్యం విష యంలో ఛైర్మన్, కమీషనర్, కౌన్సిలర్లు వార్డులలో పర్యటించి పారిశుధ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేయాలన్నారు. అలాగే పట్టణంలో జరుగుతున్న స్వచ్ఛదనం



పచ్చదనం కార్యక్రమంలో భాగంగా 4వ వార్డులో పట్టణ ప్రకృతివనంలో చేపట్టిన వన మహోత్సవంలో పాల్గొని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి ఆయన మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాళీ స్థలాల్లో, లే అవుట్ స్థలాల్లో మొక్కలు పెంచి 84 వేల మొక్కల పెంపు లక్ష్యాన్ని చేరుకునే విధంగా కృషి చేయాలన్నారు. మెప్మా సిబ్బంది పట్టణంలో ఈ విషయంలో ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాస్, మున్సిపల్ ఛైర్మన్ గెల్లి అర్చన రవి, వైస్ ఛైర్మన్ సంపత్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు ఒరుగంటి నాగేశ్వరరావు, వీర్లపాటి గాయత్రి భాస్కర్, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యా ప్రగతి పనులను పరిశీలించిన మానిటరింగ్ అధికారులు

*వలిగొండ ప్రభాతవార్త:*

అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న విద్యాప్రగతి పనులను జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే ఆదేశానుసారం జిల్లా వ్యాప్త పరిశీలనలో భాగంగా శుక్రవారం జిల్లా మానిటరింగ్ అధికారులు మండలంలోని మొగిళిపాక ప్రాథమికోన్నత పాఠశాల, కేజీబీవీ, మోడల్ స్కూల్‌లను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరుగు పనులు టాయిలెట్స్, ఎలక్ట్రిషన్, త్రాగునీరు, రిపేర్లను పరిశీలించారు. మండలంలో మొత్తం 5 పాఠశాలల్లో పనులు పూర్తి కాలేదు. సంబంధిత అధికారులను, నిర్వాహకులను వివరణ అడుగగా వారంలోపు పనులు పూర్తి చేసి చూపిస్తామని అన్నారు. మొదటి విడత పనులు పూర్తి అయినప్పటికీ,



జిల్లా వ్యాప్తంగా 30 పాఠశాలలో పనులు పూర్తి కాలేదని, మిగిలిన అన్ని పాఠశాలల్లో పూర్తి అయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి జె.శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల ప్లానింగ్ అధికారి పి.శ్రీహరి, జిల్లా బాలికల సారికాధిక అధికారిని రాధ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్, కేజీబీవీ ప్రిన్సిపల్ దుర్గ పాల్గొన్నారు.

## రాజాపేటలో ప్రపంచ ఆదివాసీ గిరిజన దినోత్సవ వేడుకలు

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండల కేంద్రంలో ముడవతన రాంజీ నాయక్ చౌహాన్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆధ్వర్యంలో శుక్రవారం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ డైరెక్టర్ రాములు నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు మన్య నాయక్, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయక్, ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి రవీందర్ చౌహాన్, మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షులు చందు, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్, బీజేపీ అశోక్, రాష్ట్ర నాయకుడు రమేష్ నాయక్, జితేందర్ నాయక్, గణేష్ నాయక్, సీత్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో మొక్కలు నాటిన అధికారులు

*నాగార్జునసాగర్ 09 ప్రభాతవార్త*



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో బిసి స్కూల్ విద్యార్థులచే స్వచ్ఛదనం పచ్చదనం చివరి రోజు కార్యక్రమంలో విద్యార్థులచే మొక్కలు నాటించారు. చెట్ల గురించి వివరించారు. అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓఎన్ఆర్ సంగీత, రేంజ్ ఆఫీసర్ రాఘవేంద్రరావు, సెక్షన్ ఆఫీసర్ రమేష్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు సాధనే మార్గం

మొదటి పేజీ తరువాయి :




చదువే ముఖ్యమని, సాధనే మార్గమని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే విద్యార్థులకు సూచించారు. శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వేడుకలు జరిగాయి. వివిధ గిరిజన సంక్షేమ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ.. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఎందుకు జరుపుకుంటున్నామో గ్రహించాలని, ఆదివాసీ మహనీయుల దారిలో వెళితే ఫలితాలు బాగుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్, వివిధ గిరిజన సంఘాల ప్రతినిధులు సంతోష్ నాయక్, చంద్రభాను నాయక్, రాంజీనాయక్, రాజేంద్ర నాయక్, రమేష్ నాయక్, ఆదివాసీల హక్కులు, జీవన విధానంపై మాట్లాడారు. ఆదివాసీ జీవన విధానంపై నిర్వహించిన వ్యాస రచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మెమెంటోలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్‌డిఓ సురేష్, సంక్షేమ పాఠశాలల ఉపాధ్యాయులు, గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

### -ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య

*గుండాల ప్రభాతవార్త:*



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటెనే నాణ్యమైన విద్య సాధ్యమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య అన్నారు. గుండాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో తోడు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు ప్రోత్సహకాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పించి చదువుతోపాటు విద్యార్థులకు అవసరమైన బట్టలు, మంచి భోజనం అందిస్తుందన్నారు. విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి ఐలాంటి సంస్థ వాళ్ళ అందించే ప్రోత్సాహంతో చదువుకుంటే మట్టిలో మాణిక్యాలు ప్రభుత్వ పాఠశాలలు ద్వారానే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమాన్ని కంటే ముందు స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో కార్యాలయం ముందు హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తోడు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ముసి పట్ల సురేష్ కుమార్, రాష్ట్ర ప్రైవేట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గంధం రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వీరసరపు యాదగిరి గౌడ్, మాజీ ఎంపీపీ ధ్యావ కృష్ణారెడ్డి, ఏబీజె అబ్దుల్ కలాం, ట్రస్ట్ ఛైర్మన్ కొండల రావు, సింగిల్ విండో ఛైర్మన్ లింగాల బిక్షం, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సురేష్ కుమార్, ఎస్ఓ విజయలక్ష్మి, మాజీ ఎంపీపీ రావుల హరిత దేవి, సంఘీ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.